# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 169 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 27 - జూన్- 2025


## హీరోలు సినిమా లైఫ్‌ని కాదు.



## ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ విజయం సాధించిందని ఖమేనీ ప్రకటన

'మోసపూరిత జియోనిస్ట్ పాలన'ను చిత్తు చేశామని వ్యాఖ్య

అమెరికా జోక్యం చేసుకున్నా ఫలితం శూన్యమన్న ఇరాన్




ఢిల్లీ : ఇజ్రాయెల్‌పై ఇరాన్ 'విజయం' సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. ఈ మేరకు ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. "ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయింది" అని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ 'విజయం' పట్ల అభినందనలు అంటూ పోస్టు చేశారు. మిగతా..2లో

## యాక్సియం-4 మిషన్ ద్వారా అంతరిక్షంలోకి భారత వ్యోమగామి

శుభాంశు శుక్లా సహా నలుగురు

వ్యోమగాములు ఐఎస్ఎస్‌లో ప్రవేశం

అమెరికా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి

ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ప్రయోగం

గురువారం సాయంత్రం విజయవంతంగా స్పేస్‌క్రాఫ్ట్ డాకింగ్

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో

14 రోజుల పాటు పరిశోధనలు మిగతా..2లో




## రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం..
## డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్!





- జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోవడం
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు.
- సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.

హైదరాబాద్ :జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని

## డ్రగ్స్ నివారణలో
# తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

- డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని పిలుపు
- ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేమని ఆవేదన వ్యక్తం
- 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాలని సీఎం తెలిపారు.




## రిజర్వేషన్లు అమలు చేసి..
## ఎన్నికలు నిర్వహించాలి




- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.
- ఈ అంశంపై రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య స్పందించారు.
- సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు

## లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీలు
## వ్యూహాత్మకంగా 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'

- స్పేస్ పాలసీ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రూ.25 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో స్పేస్ పాలసీ
- ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి



అమరావతి : స్పేస్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. అలాగే 2025 - 2035 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులయ్యేలా చూడాలన్నారు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. మిగతా..2లో

## అమరావతిలో ఫేజ్-3 రోడ్డు విస్తరణ
## రూ.682 కోట్లకు పరిపాలనా అనుమతి




- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయ నిర్మాణానికి, హెచ్‌వోడీ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు
- అమరావతిలో రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు

## డ్రగ్స్ వైపు చూస్తే
# వెన్ను విరుస్తాం:

- ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్ హబ్‌గా మారితే విఫలమైనట్లేనన్న ముఖ్యమంత్రి
- గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తామని ప్రమాణ స్వీకారం రోజే చెప్పానన్న రేవంత్
- డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం




తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని,

## ఏపీలో పోర్టుల అనుసంధానం
## మారనున్న రాష్ట్ర రూపురేఖలు'




- అంతర్గత జలమార్గాలు, అవకాశాలపై ప్రత్యేక సమావేశం
- పారిశ్రామికవేత్తలు, భాగస్వాములతో భేటీ అయిన అధికారులు
- పోర్టులన్నీ అనుసంధానం అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రూపురేఖలే మారిపోతాయని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు.
- జలమార్గాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వాటాదారులు, పారిశ్రామికవేత్తల ముందు ఉంచారు.

## రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే
# తోక కట్ చేస్తాం: సీఎం చంద్రబాబు

గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

- రాయలసీమలో ముఠాలను అణిచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు.
- అలా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు.
- రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.
- గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.




గుంటూరు: రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(గురువారం) గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

## జగన్ బలప్రదర్శనలకు
## ముగ్గురు బలి.. షర్మిల ఫైర్




- జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు.
- కనీసం కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని..
- ఇప్పుడేమో 2.0 అని మోహం చూపిస్తాడట అని షర్మిల ఎద్దేవా చేశారు.
- ఐదేళ్ల అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు.

## యాక్సియం-4 మిషన్ ద్వారా
# అంతరిక్షంలోకి భారత వ్యోమగామి

ఢిల్లీ : అంతరిక్ష పరిశోధన రంగంలో భారత్ మరో కీలక విజయాన్ని అందుకుంది. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో (ఐఎస్ఎస్) విజయవంతంగా అడుగుపెట్టారు. వారి వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానమయ్యే (డాకింగ్) ప్రక్రియ గురువారం సాయంత్రం విజయవంతంగా పూర్తయింది. ఈ ఘనతతో అంతరిక్ష యాత్రల్లో భారత్ తనదైన ముద్రను మరోసారి చాటింది. వివరాల్లోకి వెళితే, యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ -విస్నీవ్‌స్కీ, హంగరీకి చెందిన టిబర్ కపులు అంతరిక్షయానం చేపట్టారు. భారత కాలమానం ప్రకారం బుధవారం (జూన్ 25) మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా వీరి స్పేస్‌క్రాఫ్ట్ నింగిలోకి దూసుకెళ్లింది. దాదాపు ఒక రోజు ప్రయాణం అనంతరం, గురువారం (జూన్ 26) సాయంత్రం ఈ వ్యోమగాముల బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4:03 గంటలకు స్పేస్‌క్రాఫ్ట్‌ను ఐఎస్ఎస్‌తో అనుసంధానించే డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. అనంతరం వ్యోమగాములు నలుగురూ ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లా సహా వ్యోమగాముల బృందం 14 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడపనుంది. ఈ సమయంలో వారు పలు పరిశోధనలు, ప్రయోగాలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమాలకు మరింత ఊతమిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే
# తోక కట్ చేస్తాం: సీఎం చంద్రబాబు

డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు సీఎం చంద్రబాబు. మద్యం ఆదాయంలో రెండు శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మేవారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయిపై పోరాడితే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సినీ సెలబ్రిటీలు ముందుకురావాలని కోరారు. గంజాయి వేరే ప్రాంతాలనుంచి తీసుకువచ్చి ఏపీలో అమ్మినా వదిలేది లేదని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# జగన్ బలప్రదర్శనలకు ముగ్గురు బలి.. షర్మిల ఫైర్

విజయవాడ: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఇవాళ(గురువారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల.

పర్యటనల పేరుతో జగన్ బలప్రదర్శనలు..

'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్ధాలు చెప్పడం ఒక లెక్కా..? వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్లతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని సీబీఐ చెప్పింది. అయినా మేము చంపలేదు.. మాకు ఏం తెలియలేదని మాట మార్చలేదా..? ఇప్పుడు సింగయ్య హత్య కూడా అంతే' అని షర్మిల ధ్వజమెత్తారు.


# ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

ఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు. "మన ప్రియమైన ఇరాన్ అమెరికా ప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది" అని ఖమేనీ అన్నారు. గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్-ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది" అని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని అమెరికా ఆస్తులపై ఇరాన్ ఎప్పుడైనా దాడి చేయగల సత్తా కలిగి ఉందని ఖమేనీ మరో పోస్టులో హెచ్చరించారు. "ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను ఇస్లామిక్ రిపబ్లిక్ చేరుకోగలగడం, అవసరమని భావించినప్పుడల్లా చర్యలు తీసుకోగలగడం ఒక ముఖ్యమైన విషయం. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్య పునరావృతం కావచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే, శత్రువు కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి

హైదరాబాద్ : తెలంగాణ అంటే ఉద్యమాలు, పోరాటాల గడ్డ అని, ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరంతరశ్రమ, కఠోరదీక్షతోనే ఏ రంగంలోనైనా విజయం సాధించగలమని తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకున్నది : పాఠశాలలు మొదలు యూనివర్సిటీల వరకు డ్రగ్స్ ప్రభావం పడిందని, 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాలని సీఎం తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదమని, ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేమని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు, కొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చని, యుద్ధం, సైనికులు అంటేనే పంజాబ్ గుర్తుకువచ్చేదని, అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకున్నదని తెలిపారు. వారి నిజజీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాచుర్యం పొందిందని, ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్ హబ్‌గా మారొద్దని అన్నారు. హైదరాబాద్ అంత ఉన్న దేశాలు ఒలింపిక్స్‌లో పదులకొద్దీ పతకాలు సాధించాయని, క్రీడల ప్రోత్సాహం కోసం చాలా దేశాల్లో అధ్యయనం చేశామని గుర్తు చేశారు. హీరోల సినిమా పాత్రలనే కాదు వారి నిజజీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.

# రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం.. డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్!





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి.. కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందన్నారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని హితవు పలికారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని.. పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయిందని.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని, జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని 'ఎక్స్' పోస్ట్ ద్వారా సూచించారు.

## లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీలు
# - వ్యూహాత్మకంగా 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'

మొదటి పేజి తరువాయి

**5 ఏళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు - ఏరోస్పేస్?పై సీఎం చంద్రబాబు సమీక్ష**

ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కోట్లు కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు.



**ఎన్ని ఇబ్బందులున్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం: సీఎం చంద్రబాబు**

ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తారు. ఆర్ అండ్ డీ, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి. తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నైకు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన అజెండా- నైపుణ్యాభివృద్ధి శాఖపై సీఎం సమీక్ష**

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్- 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+ూం%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

# ఏపీలో పోర్టుల అనుసంధానం - మారనున్న రాష్ట్ర రూపురేఖలు'

మొదటి పేజి తరువాయి

అమరావతి : స్వర్ణ ఆంధ్ర విజన్ ప్రకారం రాష్ట్ర లాజిస్టిక్స్ పాలసీని సవరించామని పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మారిటైమ్ పారిశ్రామిక క్లస్టర్ అభివృద్ధి కోసం మార్గదర్శకాల తయారీ భూముల కేటాయింపు విధివిధానాలు, లీజు విధానం రూపకల్పన జరుగుతోందని చెప్పారు. పోర్టులన్నీ అనుసంధానం అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రూపురేఖలే మారిపోతాయని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. వచ్చే మూడేళ్లకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్గత జలమార్గాలు- అవకాశాలు అనే అంశంపై పారిశ్రామికవేత్తలు, భాగస్వాములతో విజయవాడలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి జనార్దనరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టరు శివప్రసాద్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు. జలమార్గాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వాటాదారులు, పారిశ్రామికవేత్తల ముందు ఉంచారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ రూ. 288.80 కోట్ల అంచనా వ్యయంతోను, పూడిమడక ఫిషింగ్ హార్బర్ రూ. 395.53 కోట్ల అంచనా వ్యయంతో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్?గా ప్రారంభించారని మంత్రి జనార్దనరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ పాలసీని గత ఏడాది విడుదల చేశామని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు నాన్ మేజర్ గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, నాలుగు ఫిషింగ్ హార్బర్‌లను అభివృద్ధి చేయడంలో పురోగతి సాధించామన్నారు. ఈ ప్రాజెక్టులు పోర్టుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి, విస్తరించిన వాణిజ్య సామర్థ్యాల ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచడానికి దోహదపడతాయని చెప్పారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలాపేట, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను 2026 మార్చి నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం దుగ్గిరాజపట్నం ఓడరేవు వ్యూహాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని చెప్పారు. వచ్చే మూడేళ్లలో పూడిమడక, బుడగట్లపాలెం, బియ్యపుతిప్ప, కొత్తపట్నం ఓడరేవులు, ఐదు ఫిషింగ్ హార్బర్ల ఫేజ్-2 నిర్మాణం నిర్వహణ పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఆరు షిప్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణం, నిర్వాహణ పూర్తి చేస్తామన్నారు.




ఇందులో చింతపల్లి, భీమిలి, రాజయ్యపేట, దొండవాక, ఉప్పలంక, రాయదరువు ఉన్నాయన్నారు. అనకాపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ గ్రీన్‌ఫీల్డ్ క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. విజయవాడ-అమరావతి మధ్య అర్బన్ వాటర్ మెట్రో ఏర్పాటు, ముక్త్యాల - మచిలీపట్నం పోర్టు వరకు పోర్టు అనుసంధానం, ముక్త్యాల - కాకినాడ పోర్ట్ వరకు పోర్టు అనుసంధానం చేసేందుకు ప్రణాళికలు రూపొందిమచ్చారు. శ్రీశైలం నాగార్జునసాగర్ డ్యామ్, పోలవరం - పోచవరం, శ్రీశైలం అక్కమహాదేవి గుహలు మధ్య నదీ విహారయాత్రల కోసం చర్యలు చేపట్టామని చెప్పారు.

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చరించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా ఎంచుకోవచ్చని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు. గంజాయి సాగు, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ 'ఈగల్' బృందం నిరంతరం నిఘా పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండ పాల్గొనడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. "ఎంత బిజీగా ఉన్నప్పటికీ, యువతకు మంచి సందేశం ఇవ్వాలనే తపనతో, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలనే ఆకాంక్షతో వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని అన్నారు. ఈ సదస్సులో నిర్మాత దిల్‌రాజు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులుపాల్గొన్నారు.

# అమరావతిలో ఫేజ్-3 రోడ్డు విస్తరణ - రూ.682 కోట్లకు పరిపాలనా అనుమతి

మొదటి పేజి తరువాయి

అమరావతి : అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. టెండర్లలో 1 గా నిలిచిన సంస్థల బిడ్లను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన కేబినెట్‌లో బిడ్లను ఖరారు చేసి మంత్రిమండలి ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. ఇంటిగ్రేటెడ్ సచివాలయం నిర్మాణ పనులను ఎన్‌సీసీ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. హెచ్‌వోడీ, జీఏడీ టవర్ నిర్మాణ పనులను ఈ సంస్థ పూర్తి చేయనుంది. రూ.882.47 కోట్లతో సచివాలయంలోని జీఏడీ టవర్ నిర్మాణం జరగనుంది. సచివాలయంలోని 1, 2 హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ పనులను షాపూర్జీ పల్లోంజీ అండ్ కంపెనీ లిమిటెడ్? దక్కించుకుంది. 1487కోట్ల రూపాయలతో 1, 2 హెచ్‌వోడీ టవర్లు నిర్మించనున్నారు. 3, 4 హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ పనులను ఎల్ అండ్



టీ సంస్థ దక్కించుకుంది. 1,303 కోట్లతో 3, 4 హెచ్‌వోడీ టవర్ల నిర్మించనున్నారు. ఎల్1 బిడ్డర్లకు ప్రతిపాదిత పనులు అప్పగించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సీఆర్డీఏ కమిషనర్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. 3 రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు: వీటితో పాటు అమరావతిలో 3 రోడ్డు (ఫేజ్ 3) విస్తరణకు సైతం నిధులు మంజూరు చేసింది. రూ.682.99 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వంతెనలు, అండర్‌పాస్‌లు, 6 లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, ఎన్‌హెచ్-16కి ఈ3 రోడ్డు అనుసంధానించే పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. తగిన చర్యలు తీసుకోవాలని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఎండీకి ఆదేశిస్తూ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా ప్రభుత్వ సముదాయ ప్రాంతం లేఅవుట్‌లలో మౌలిక సదుపాయల కల్పనకు నిధులు కేటాయించారు. రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ కల్పనకు, యుటిలిటీ డక్ట్‌లు, పునర్వినియోగ నీటి లైన్, అవెన్యూ ప్లాంటేషన్ నిర్మాణం కోసం నిధులు విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ మేరకు రూ.1,052.67 కోట్ల విడుదలకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి జారీ చేసింది. తగిన చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశించింది.

# రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, జూన్ 26: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఒకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ఫీజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని

# సంపాదకీయం

## విశాఖకు విశ్వఖ్యాతి

యోగా డే నాడు విశాఖ చరిత్రలో మహా అద్భుతం జరిగింది. తెల్లవారుజాము నుంచే కనుచూపుమేర ఆర్కే బీచ్ రోడ్డు యోగా అభ్యాసకులతో కిక్కిరిసిపోయింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు దాదాపు 30 కిమీ పరిధిలో ఒకే చోట 3.01 లక్షల మందితో యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు అనే బృహత్తర యజ్ఞాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసింది కూటమి ప్రభుత్వం. దీంతో గతంలో గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో 1.47 లక్షల మందితో నిర్వహించిన రికార్డును అధిగమించినట్టయింది. నిజానికి 30 కిమీ మేర 326 కంపార్ట్‌మెంట్‌లలో 3.19 లక్షల మంది ప్రజలు యోగాసనాలు వేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కానీ దూర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో చాలామంది బయటే ఉండిపోవాల్సి వచ్చింది. అంతేగాక ఏయూ ఇంజనీరింగ్ మైదానం వేదికగా ఒకేచోట దాదాపు 22 వేల మందికి పైగా విద్యార్థులు సూర్య నమస్కారాలు చేసి మరో రికార్డు నెలకొల్పారు. దీంతో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకుని విశాఖ కేంద్రంగా యోగాంధ్ర సరికొత్త చరిత్ర సృష్టించింది. సముద్రంలో 11 యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది ఆసనాలు వేస్తూ యోగాడేలో పాల్గొనడం, యోగా దినోత్సవానికి 175 దేశాలు మద్దతు ఇవ్వడం, యోగా ప్రపంచ దేశాలను ఏకం చెయ్యడం, ఇది సాధారణ విషయం కాదు. ఆరోగ్యంపై అవగాహన కలిగిన పెద్దలు, పిల్లలు, విద్యార్థులు, యువత ప్రత్యేక ఆసక్తితో బీచ్‌కు స్వచ్ఛందంగా తరలిరావడం విశేషం. యోగాతో జీవనశైలి మార్చుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయన్న విశ్వాసం ప్రతి ఒక్కరిలో కలిగింది. లక్షలాది మందితో యోగా నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం వెనుక సీఎం చంద్రబాబు ప్రణాళిక, పట్టుదల, కృషి ఉంది. సముద్రతీరంలో లక్షల మంది ఒకేసారి యోగా సాధన చేయడం చరిత్రలోనే అపూర్వఘట్టం.యోగాంధ్రను విజయవంతంగా నిర్వహించి శభాష్ అనిపించుకున్నది కూటమి ప్రభుత్వం. ప్రధాని నరేంద్ర మోదీ కోరిక మేరకు ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో నిర్వహించారు చంద్రబాబు. పర్యవేక్షణ కోసం బీచ్ రోడ్డులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో 2,500కు పైగా సీసీ టీవీ కెమెరాలు అమర్చారు. యోగ సాధనలో గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు, గిరిజనులు కూడా పాల్గొన్నారు. అందరిలోనూ అవగాహన పెరిగింది. నేను సూర్యదేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి విజయనగరం నుంచి విశాఖపట్నం వరకు సైకిల్‌పై వచ్చి యోగా డేలో పాల్గొన్నాను. ఈ తొమ్మిది గంటల సైకిల్ ప్రయాణంలో నాకు రైతులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పిలుపును గౌరవంగా తీసుకుని ఉత్తరాంధ్ర ప్రజలు యోగా డే కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. ఒక్కరోజే ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల ప్రాంతాల్లో 10 కోట్ల మంది ప్రజలు యోగాలో భాగస్వామ్యమయ్యారు. ప్రధానమంత్రి యోగా డే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, ఏపీలోని ఎన్డీఏ నాయకత్వంపట్ల ఎంతో ప్రేమను చూపించారు. యోగాంధ్ర విజయవంతం కావడంతో మంత్రి లోకేశ్‌పై ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. అలాగే పవన్ కల్యాణ్ గారిని కూడా మెచ్చుకున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేనికైనా హైదరాబాద్ తరువాత విశాఖపట్నం అని పేరు ఉండేది. నేడు విశాఖ నగరం ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు పొందిన ఒక మహానగరంగా ఎదిగింది. మొదటి నుంచీ చంద్రబాబు గారికి విశాఖపట్నంపై ప్రత్యేక గౌరవం, శ్రద్ధ ఉంది. గతంలో హుద్‌హుద్ తుపాను విలయానికి విశాఖ విలవిల్లాడిన సందర్భంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు పది రోజులు బస్సులోనే బస చేసి, విశాఖ సాధారణ స్థితి వచ్చే వరకు నగరం నుంచి బయటకు వెళ్లలేదు. నేడు విశాఖకు ప్రపంచంలో గుర్తింపు రావడానికి చంద్రబాబు కారకులయ్యారు. 'విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజలందరి సెంటిమెంట్' అని కూటమి ప్రభుత్వం దానిని కాపాడింది. విశాఖ రైల్వే జోన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. విశాఖకు గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ సంస్థలు రానున్నాయి. భవిష్యత్‌లో విశాఖ నగరం మరో ముంబైలాగా తయారు కానున్నది. యోగాడేపై పెద్ద ఖర్చు చేశారని నేడు జగన్ అండ్ కో నోరు పారేసుకొంటున్నారు. మరి ఋషికొండపై రూ.500 కోట్లతో కట్టిన ప్యాలెస్ గురించి వారు ఏమి సమాధానం చెబుతారు? మొత్తం భారతదేశం యోగా డే ఉత్సవాన్ని శభాష్ అంటూ విశాఖపట్నం వైపు చూస్తుంటే తట్టుకోలేక ఆ విజయాన్ని వైసీపీ నాయకులు పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసిన సమయంలోనూ వారు ఇదే విధమైన కడుపు మంట మాటలు మాట్లాడారు. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడానికి వెళ్లడం, బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణ లాంటి కార్యక్రమాలకు వెళ్లడం ద్వారా జగన్ మోహన్‌రెడ్డి సమాజానికి ఏ విధమైన సందేశాన్ని ఇస్తున్నారు? ఈ పర్యటనలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. దేశమంతా మెచ్చుకుంటున్న 'యోగాంధ్ర డే' కార్యక్రమంపై జగన్ బురదచల్లటాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

# అంతరిక్షంలో మనవాడు!




నాలుగు దశాబ్దాల అనంతరం రోదసి నుంచి భారతీయ స్వరం మోగింది. మన వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు అమెరికా, పోలెండ్, హంగేరీలకు చెందిన మరో ముగ్గురు వ్యోమగాములు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 12.01 నిమిషానికి 28 గంటల అంతరిక్షయాత్ర ప్రారంభించారు. వీరు అంతరిక్షంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు చేరుకుని 14 రోజులపాటు దాదాపు 60 పరిశోధనలు చేస్తారు. 'మేం భూకక్ష్యలో తిరుగుతున్నాం. భారత మానవ అంతరిక్ష కార్యక్రమం మొదలైంద'ంటూ శుభాంశు శుక్లా పంపిన సందేశం ఈ మొత్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న శాస్త్రవేత్తల్లో భావోద్వేగం కలిగించింది. ఎప్పుడో 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర చేశాక భారత్ నుంచి మరొకరు వెళ్లటం ఇదే ప్రథమం. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. గంటకు 28,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఐఎస్ఎస్... ప్రతి 90 నిమిషాలకూ భూకక్ష్యలో ఒక రౌండ్ పూర్తిచేస్తుంది. ఆ కారణంగా మన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు రోజూ 16 సూర్యోదయాలనూ, 16 సూర్యాస్తమయాలనూ వీక్షిస్తారు. వనిపై ఎలావున్నా అంతరిక్షంలో దేశాల మధ్య ఇంతవరకూ కొనసాగుతున్న సహకారానికీ, సమన్వయానికీ ఐఎస్ఎస్ ఒక ప్రతీక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, రష్యా సంస్థ రోస్‌కాస్మోస్, జపాన్ సంస్థ జాక్సా, కెనడా అంతరిక్ష సంస్థ సీఎస్ఏలు ఉమ్మడిగా ఐఎస్ఎస్ నిర్మాణానికి ముందుకు కదిలాయి. అంతరిక్షంలో ప్రపంచ దేశాలన్నీ పరస్పరం సహకరించుకోవాలని, దాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలని, అక్కడి పరిశోధనల ఫలితాలు సమస్త మాన వాళికి అందించాలన్న లక్ష్యాలతో ఐఎస్ఎస్‌కు అంకురార్పణ జరిగింది. రెండున్నర దశాబ్దాల క్రితం గనుక ఇదంతా కుదిరింది. వర్తమానంలో ఇది సాధ్యమయ్యేదా? ప్రఖ్యాత సైన్స్ ఫిక్షన్ రచయిత ఆర్థర్ సి. క్లార్క్ చాన్నాళ్ల క్రితం 'ఈ విశాల విశ్వంలో రెండే రెండు సంభావ్యతలుంటాయి... అవి%-%మానవాళి ఒంటరైనా కావాలి లేదా కాకపోవాలి' అన్నారు. సకల అంతరిక్ష యాత్రల సారాంశం దాన్ని ఛేదించటమే. ఈ క్రమంలో ఐఎస్ఎస్ ఒక సాధనం. ప్రయోగశాలగా, భిన్న సాంకేతికతల నిగ్గుతేల్చేదిగా భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో సేవలందిస్తున్న ఐఎస్ఎస్ ఇప్పటికి భిన్న శాస్త్రాల్లో 4,000 ప్రయోగాలకు వేదికైంది. జీవశాస్త్రం మొదలుకొని ఔషధాల వరకూ... భూ విజ్ఞాన శాస్త్రాలు మొదలుకొని భౌతిక శాస్త్రం వరకూ... పర్యావరణ పర్యవేక్షణ నుంచి అంతరిక్ష అన్వేషణ వరకూ ఎన్నెన్నో అంశాల్లో ఐఎస్ఎస్ వ్యోమగాములకు తోడ్పాటునందిస్తోంది. గురుత్వాకర్షణ శక్తి బలంగావుండే భూ వాతావరణంలో కొన్ని కొన్ని పరిశోధ నలు అసాధ్యమవుతాయి. అత్యంత సూక్ష్మ గురుత్వాకర్షణ కలిగి భారరహిత స్థితిలో ఉండే ఐఎస్ఎస్‌లో సంక్లిష్టమైన పరిశోధనలూ, ప్రయోగాలూ చేయటం, వాటినుంచి ఫలితాలు రాబట్టడం ఎంతో సులభం. ఇవి మనిషి జీవితాన్ని సుఖవంతం చేయగల అనేక సృజనాత్మక సాంకేతికతల ఆవిష్కరణకు తోడ్పడ్డాయి. కమ్యూనికేషన్ల రంగంలో, వనరుల యాజమాన్య నిర్వహణలో, తాగు నీరు స్వచ్ఛతకు వినియోగించే సాంకేతికతల రూపకల్పనలో, అంతరిక్ష యాత్రకు పనికొచ్చే అధు నాతన సాంకేతికతల అభివృద్ధిలో ఈ పరిశోధనలు ఉపయోగపడ్డాయి. అంతేకాదు... మానవాళి భవిష్యత్తు అంతరిక్ష అన్వేషణలకు ఐఎస్ఎస్ వేదికవుతున్నది. ఐఎస్ఎస్ భూమ్మీద రూపొందించి ప్రయోగించింది కాదు. అది కొన్ని రోజుల్లోనో, నెలల్లోనో పూర్తయినది కూడా కాదు. అందుకు దాదాపు పదమూడేళ్లు పట్టింది. అందులోని విడిభాగాల్లో ఎవరేమి తయారుచేయాలో, ఎప్పుడు పట్టుకెళ్లాలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోగా, 1998 నవంబర్‌లో మొదలుపెట్టి 2011 వరకూ పునర్వినియోగ అంతరిక్ష నౌకలద్వారా, రష్యన్ రాకెట్ల ద్వారా 30 దఫాలు వందకుపైగా ఐఎస్-ఎస్ విడిభాగాలు, సౌరశక్తి ప్యానెళ్లు, కేబుళ్లు వగైరాలు చేర్చారు. వ్యోమగాములు స్పేస్‌వాక్ చేస్తూ ఈ కేంద్రానికి రూపకల్పన చేశారు. నిద్రపోవటానికీ, తిండికీ, వ్యాయామాలకూ, పరిశోధనలకూ ఇక్కడి నుంచి ప్రయోగించిన మాడ్యూళ్లు తోడ్పడ్డాయి. మొదట్లో ఇది గరిష్ఠంగా 2020 వరకూ పనిచేయొచ్చని అంచనా వేయగా ఇప్పటికీ నిక్షేపంలా ఉంది. తాజా అంచనా ప్రకారం 2030తో దీని జీవితకాలం పూర్తవుతుందని, ఆ తర్వాత కక్ష్య తప్పించి నేలపై పడేవిధంగా చర్యలు తీసుకోవచ్చని భావిస్తున్నారు. కానీ ట్రంప్ ఏలుబడి మొదల య్యాక 2030 కన్నా ముందే దాన్ని దించేయాలని ఎలాన్ మస్క్ వాదించటం మొదలుపెట్టారు. ప్రస్తుతం మస్క్ స్థానమేమిటన్న దాన్నిబట్టి ఐఎస్ఎస్ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. మామూలుగా దూరప్రాంతాలకు వెళ్లినప్పుడే ఇంటిల్లిపాదీ ఎంతో భావోద్వేగానికి లోనవు తారు. అంతరిక్ష యాత్రంటే చెప్పేదేముంది? అందులో సాహసమూ, సమస్యలూ కలగలిసి ఉంటాయి. ఎన్నో త్యాగాలకు సిద్ధపడాలి. శిక్షణ కోసం అయినవాళ్లకు దూరంగా ఉండాలి. కష్టతరమైన వ్యాయామాలు తప్పనిసరి. శుభాంశు వీటన్నిటినీ తట్టుకుని నిలబడ్డాడు. వాయుసేన నుంచి అంతరిక్షయాత్ర వైపు అడుగులేశాడు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఇప్పుడు 140 కోట్లమంది భారతీయుల ఆకాంక్షలనూ, నమ్మకాలనూ మోసుకెళ్లాడు. యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. శుభాంశు యాత్ర దిగ్విజయం కావాలని, మరో ముగ్గురితో కలిసి ఆయన సాగించే ప్రయోగాలూ, పరిశోధనలూ మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలని దేశ పౌరులంతా ఆకాంక్షిస్తున్నారు.

# విరమణ... నిజంగానా?!



ఎప్పటిలాగే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బహుపాత్రాభినయంతో అందరినీ మెప్పిస్తున్నారు. పశ్చిమాసియాలో అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు సాగించిన కొన్ని గంటలకే ఇరాన్%-%ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, దాన్ని తాము స్వాగతిస్తున్నా మని మంగళవారం మధ్యాహ్నం ట్రంప్ ప్రకటించారు. దీనికి ఇరాన్ సానుకూలంగా స్పందించినా ఇజ్రాయెల్ మౌనం పాటించింది. ట్రంప్ ప్రకటించిన కాసేపటికే ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అది బాంబుల వర్షం కురిపించింది. రెండు దేశాలూ పరస్పరం 'ఎందుకో కూడా తెలియని' విధంగా కాల్పుల విరమణ ఒడంబడికను ఉల్లంఘిస్తున్నాయని ట్రంప్ నిందించి తన 'తటస్థతను' చాటు కున్నారు! ఇంతకూ కాల్పుల విరమణ నిజమేనా? ఒక సమాచారం ప్రకారం ఖతార్‌లోని అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణులు ప్రయోగించాక ట్రంప్ చొరవ తీసుకుని ఇరాన్‌తో మాట్లాడి కాల్పుల విరమణకు ఒప్పించమని ఖతార్‌ను కోరారు. ఖతార్ తీసుకొచ్చిన ప్రతిపాదనకు ఇరాన్ అంగీకారం తెలిపింది. ఇరాన్ ఈ సంగతి బాహాటంగానే చెప్పింది. కాల్పుల విరమణ గురించి ట్రంప్ బతిమా లుకున్నారని వెల్లడించింది. అయితే ట్రంప్ ప్రకటన తర్వాత కాసేపటికే దాడులకు దిగడాన్నిబట్టి ఇజ్రాయెల్‌కు ఈ పరిణామం ససేమిరా ఇష్టం లేదని బోధపడుతోంది. యుద్ధం ఆపటం సులభ మేమీ కాదు. కాల్పుల విరమణ ప్రకటనకూ, దాని ఆచరణకూ మధ్య గంటలు మాత్రమే కాదు... రోజుల వ్యవధి కొనసాగటం రివాజే. మొన్న భారత్%-%పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పంద మైనా, రష్యా%-%ఉక్రెయిన్‌ల కాల్పుల విరమణ అయినా ఈ సంగతే చెబుతాయి. యుద్ధానికి ముందు నెల నుంచి ట్రంప్ ఇరాన్‌కు రోజువారీ హెచ్చరికలు జారీచేస్తూ వచ్చారు. అణు ఒప్పందంపై మొండి పట్టుదలకు పోతే దేశం సర్వనాశనమవుతుందని బెదిరించారు. ఆఖరికి ఒకపక్క ఇరాన్ అమెరికాతో చర్చలు సాగిస్తుండగానే పన్నెండు రోజుల క్రితం ఇజ్రాయెల్ ఎలాంటి కవ్వింపూ లేకుండా ఆ దేశంపై దాడులు సాగించి ఇరాన్ సైనిక దళాల చీఫ్‌లు ఇద్దరినీ, అణు శాస్త్రవేత్తలతోసహా పలువురినీ హత్య చేసింది. ఇది తప్పని చెప్పాల్సిన ట్రంప్... ప్రతీకార దాడులకు దిగితే ఖబడ్దర్ అంటూ తిరిగి ఇరాన్‌నే హెచ్చరించారు. ఆఖరికి శనివారం అర్ధరాత్రి దాటాక అమెరికా తానే రంగంలోకి దిగి బంకర్ బస్టర్ బాంబులతో ఇరాన్‌లో మూడు అణు స్థావరాలను ధ్వంసం చేశామని ప్రకటించింది. ఇంతా అయినాక హఠాత్తుగా ట్రంప్ కొత్త రాగం అందుకున్నారు. ఏకపక్ష యుద్ధం ప్రారంభానికి పూర్వమే ఇరాన్ బలహీనతలు బయటపడ్డాయి. దశాబ్దాల ఆంక్షలతో అన్నివిధాలా దెబ్బతిన్న దేశం మెరుగ్గా ఉండగలదని ఎవరూ భావించలేరు. ఒకపక్క నేరుగా అమెరికా, ఇజ్రాయెల్ కుటిలత్వం తెలుస్తున్నా మిత్రులనుకున్నవారు కూడా ఖండించ టానికి సిద్ధపడకపోవటం... అండగా ఉండగలవని భావించిన రష్యా, చైనాలు ప్రకటనలకే పరిమితం కావటం, గల్ఫ్ దేశాలు నామమాత్రంగా ఖండించి ఊరుకోవటం ఇరాన్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసి ఉంటాయి. అణు ఒప్పందానికి సిద్ధపడతామని ప్రకటించి ఆ దిశగా అడుగులేస్తున్న దేశం ప్రపంచంలో ఇలా ఏకాకిగా మిగిలిపోవటం వర్తమాన విషాదం. యుద్ధం పర్యవసానంగా ఇరాన్‌లో పలు దేశాల పెట్టుబడులు దెబ్బతింటాయి. పైగా ప్రపంచానికి పెద్ద పోలీసుగా వ్యవహరిస్తూ తాము చెప్పిందే ఒప్పందమని ఒత్తిడి తెచ్చే ధోరణి రేపన్నరోజు ఎవరికైనా ముప్పే. ఇజ్రాయెల్ దగ్గర... ఆ మాటకొస్తే పశ్చిమాసియాలో అణుబాంబుల జాడలేకపోతే, ఇరాన్ మాత్రమే ఆ పని చేస్తే దాన్ని నియంత్రించటంలో హేతుబద్ధత ఉన్నదని నమ్మినా తప్పుబట్టనవసరం లేదు. కానీ అసలు అమెరికా, రష్యా మొదలుకొని ఏకపక్ష యుద్ధాలతో అందరూ తమ బాధ్యతారాహిత్యాన్ని బయటపెట్టుకుంటుండగా ఒక్క ఇరాన్ మాత్రమే ధూర్త దేశమని ఎందుకు భావించాలి? ఇంతకూ ట్రంప్ హఠాత్తు నిర్ణయం వెనకున్న కారణాలేమిటి? సైనిక స్థావరంపై దాడి చేస్తున్నా మని ఇరాన్ ముందస్తు సమాచారం ఇవ్వటం, అందుకు అనుగుణంగా అమెరికా తన సైనికుల్ని తరలించటంతోపాటు క్షిపణుల్ని కూల్చే ఏర్పాటు చేసుకోవటం సాధ్యమైంది. ఒకే ఒక్కటి పేలినా దానివల్ల నష్టం లేదు. అది ట్రంప్‌కు నచ్చినట్టుంది. దానికితోడు ఆయన అందలం ఎక్కటంలో కీలకపాత్ర పోషించిన 'మాగా' ఈ యుద్ధంపై చీలిపోయింది. గట్టి మద్దతుదారైన స్టీవ్ బెనన్ లాంటివారు సైతం ట్రంప్‌ను తప్పుబట్టారు. ఆ ఒత్తిళ్ల మాటెలావున్నా యూరప్ నుంచి వస్తున్న వార్తలు అమెరికాను భయపెట్టి ఉండాలి. అమెరికా తర్వాత బంగారం నిల్వల్లో రెండు, మూడు స్థానాల్లో ఉన్న జర్మనీ (3,352 టన్నులు), ఇటలీ (2,452 టన్నులు) ఆ నిల్వల్లో మూడోవంతు భాగాన్ని అమెరికా ఫెడరల్ రిజర్వ్‌లో ఉంచాయి. దాన్ని వెనక్కుతేవాలని ఆ దేశాల్లో డిమాండ్లు బయల్దేరాయి. నిల్వల విలువ 24,500 కోట్ల డాలర్ల పైమాటే. ఫెడరల్ రిజర్వ్ స్వతంత్రతను దెబ్బతీసేలా ట్రంప్ వ్యవహరించటం, ప్రపంచాన్ని అస్థిరపరిచే నిర్ణయాలు తీసుకోవటం తదితర కారణాల వల్ల అమెరికాలో బంగారం ఉంచటం సురక్షితం కాదని విపక్షాలు వాదిస్తున్నాయి. అది ఆచరణ రూపందాలిస్తే అమెరికా ఆర్థికవ్యవస్థ మరింత కుంగిపోవటం ఖాయం. పైగా లండన్‌తో పాటు ప్రపంచంలోనే కీలకమైన బంగారం కేంద్రంగా వెలిగిపోతున్న న్యూయార్క్ కళ అడుగంటు తుంది. అందుకే ట్రంప్ పునరాలోచనలో పడ్డారా? లేక ముందస్తు సమాచారం ఇచ్చిన ఇరాన్ 'మంచితనం' నచ్చిందా? మొత్తానికి అగ్ని గుండం కాబోతున్న పశ్చిమాసియాలో సామరస్య గాలులు వీచటం ఆహ్వానించదగ్గది. ఇది పూర్తి స్థాయిలో సాకారం కావాలని ఆశించాలి.

# ఎమర్జెన్సీకి ఎక్కువే



నాటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన 'ఎమర్జెన్సీ'కి యాభై ఏండ్లు పూర్తయ్యాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశంలో ప్రజల స్వేచ్ఛను, హక్కులను హరించి అరాచక పాలనకు తెరలేపిన విషాద ఘట్టం అది. ఆ జ్ఞాపకాలను దేశం ఇంకా మరిచిపోలేదు. నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ నడిపిస్తున్న దుర్మార్గపూరిత పాలన కూడా నాటి ఎమర్జెన్సీ రోజులను గుర్తుకుతెస్తున్నది.అలహాబాద్ హైకోర్టు తన ఎన్నికను రద్దు చేసిన నేపథ్యంలో అంతర్గత భద్రత సాకుతో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించారు. 21 నెలల పాటు పౌరుల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు, హక్కులన్నీ హరించివేయబడ్డాయి. నాటి ప్రతిపక్ష నాయకులు జయప్రకాష్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజపేయి వంటి ఎందరో నాయకులను 'మెయింటనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్' (మీసా) కింద జైలుపాలు చేసింది. ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిరోజు నుంచి అక్రమ కేసులు, కమిషన్లు, విచారణలు, అరెస్టుల పేరుతో ప్రతిపక్ష నేతలను జైలుపాలు చేసే అప్రజాస్వామిక కార్యాచరణను మొదలుపెట్టింది. 'ఆనాటి రోజులు మళ్లీ తెస్తాడు' అంటూ రేవంత్ పేరుతో ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడినట్టే కనిపిస్తుంది. 50 ఏండ్ల క్రితం దేశ ప్రజల మనసులో తీరని గాయం చేసిన ఎమర్జెన్సీని తెలంగాణలో మళ్లీ తీసుకువచ్చింది. పత్రికా స్వేచ్ఛ విషయంలో ఆనాటి ఎమర్జెన్సీ కంటే అన్యాయమైన పరిస్థితులు నేడు తెలంగాణలో దాపురించాయి. స్వయంగా ముఖ్యమంత్రి సొంత గ్రామంలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడే అందుకు ఉదాహరణ. చివరికి సామాజిక మాధ్యమాల్లోనూ తమ వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసే తీరుగా వేలమందిపై కేసులు పెడుతూ నియంతృత్వ పోకడను అవలంబిస్తున్నది. ఎమర్జెన్సీలో మానవ హక్కుల ఉల్లంఘనలు, పోలీస్ కస్టడీ హింసలు సాధారణంగా కనిపించాయి. నేడు తెలంగాణలోనూ తమ భూములు గుంజుకోవద్దని నిరసన తెలిపిన లగచర్ల గిరిజన రైతన్నల చేతులకు బేడీలు వేసి జైళ్లలో బంధించింది. తాజాగా మరో అడుగు ముందుకువేసి భద్రాద్రి జిల్లా బూర్గంపాడులో పోడు భూముల కోసం నిరసన తెలిపిన ఆడబిడ్డల బట్టలు చింపిన దుశ్శాసన పర్వం తెలంగాణలో ఉన్న ఎమర్జెన్సీని కండ్లకు కడుతున్నది. నాడు ఇందిరా గాంధీ ప్రోద్బలంతో పేట్రేగిపోయిన ప్రభుత్వ అధికారుల మాదిరే నేడు పోలీసు అధికారులు చేస్తున్నారనిపిస్తున్నది. దేశ పౌరులు తమ హక్కుల పట్ల జాగ్రత్తగా లేకుంటే ఎమర్జెన్సీ వంటి దుర్మార్గపు పరిస్థితులు వస్తాయి. కలసికట్టుగా పోరాడితే నియంతల నియంతృత్వ పాలనకు అంతం పలుకవచ్చున్న ఒక గొప్ప పాఠాన్ని నాటి ఎమర్జెన్సీ నేర్పింది. యాభై ఏండ్ల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ తన డీఎన్ఏలో ఉన్న ఎమర్జెన్సీ లక్షణాన్ని వదులుకోలేకపోతున్నది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణలో నేడు కొనసాగిస్తున్న ఎమర్జెన్సీ రోజులను తెలంగాణ సమాజం ముమ్మాటికీ గుర్తుంచుకుంటుంది. రైతుల చేతులకు బేడీలు వేయడాన్ని, పేదల ఇండ్లపైకి బుల్డోజర్లు పంపడాన్ని, జర్నలిస్టుల గొంతు నొక్కడాన్ని, పేట్రేగిపోతున్న ప్రభుత్వ అరాచకాలు, ఎనుముల వారి కుటుంబ పాలన, అవినీతి స్కాంలను తెలంగాణ తన చరిత్రలో లిఖించుకుంటుంది. అయితే 21 నెలల ఎమర్జెన్సీ తర్వాత ప్రజా పోరాటాల వల్ల ఇందిరాగాంధీ లాంటి నియంత పాలనకు చరమగీతం పాడినట్టుగానే తెలంగాణ ప్రజలూ కాంగ్రెస్ సర్కారు అరాచకాలను, అణచివేతలను అడుగడుగునా ప్రశ్నిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా బొందపెడుతారు.

## ఆదోని మున్సిపల్ షాపుల వేలం వాయిదా వేయాలి.



ఆదోని : ఆదోనిలో ప్రస్తుతం రైల్వే స్టేషన్ రోడ్డు మరియు సట్టా బజార్లో ఉన్నటువంటి 37 మున్సిపల్ షాపుల వేలం చడీచప్పుడు కాకుండా పెద్దగా ప్రచారం లేకుండా, ముఖ్యంగా సోషల్ మీడియాలో ప్రచారంచేయకుండా వేలం వేయటం ఇది కొందరికి లబ్ధి చేకూరే విధంగా జరుగుతున్న కుట్రగా కనిపిస్తుంది. దీనిపై నేడు రాయలసీమ మున్సిపల్ ఆర్ జె డి కి ఫిర్యాదు చేయడం జరిగింది. వారి పరిశీలిస్తున్నారు. ఖచ్చితంగా మున్సిపాలిటీ ఆదాయం పెరిగే విధంగా ఈ యొక్క వేలాలను వాయిదా వేస్తే చాలామంచి ధరకు షాపులు అమ్ముడుపోయి మున్సిపల్ ఆదాయం పెరిగే అవకాశం ఉంది కాబట్టి ఆదోని మున్సిపల్ కమిషనర్ గారు దీనిపై దృష్టి సారించి వెంటనే షాపుల వేలాలను వారం రోజులు వాయిదా వేసి ఎక్కువమంది పాల్గొనే విధంగా అవకాశం కల్పించాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా బలవంతంగా వేలంవేస్తే, ప్రభుత్వ పెద్దలను, ఉన్నతాధికారులను కలిసి ఖచ్చితంగా ఈ వేలాలను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టినందుకు సంబధిత అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ముందడుగు వేసే విధంగా కృషి చేస్తామన్నారు.

## జులై 6వ తేదిన "తిరుమంజనోత్సవం" :- ఈఓ వీరయ్య





మద్దికేర :- మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఆలయంలో జులై 6వ తేదిన "తిరుమంజనోత్సవం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుడు కోమందూరి రంగనాథాచార్యులు బృందం (ఆషాడ శుద్ధ ఏకాదశి ) తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఆదివారం వేకువ ఝామున శ్రీదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్తులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, కుంకుమ అర్చన చేసి, గంధపుష్ప ధూపదీ నైవేద్యం సమర్పించి, మంగళహారతి ఇస్తారని తెలిపారు. శ్రీదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలోకి వేంజేసి భక్తాదుల వీక్షనుల మధ్య "తిరుమంజనోత్సవం" కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఉభయ దాతలు రూ 500/-చెల్లించి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపించుకొనవచ్చని ఆయన తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామి వారు శేషశయన అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆయన తెలిపారు. కావున గ్రామ పెద్దలు ప్రజలు భక్తాదులు ఈ కార్యక్రమాలలో పాల్గొని, శ్రీ స్వామి వారిని సేవించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిద్దాం ఏఐవైఎఫ్



దేవనకొండ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్య వైఖరి కనబరుస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. రవికుమార్, ఎమ్. రామాంజ నేయులు లు ఆరోపించారు. గురువారం దేవనకొండలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసి అనంతరం నిరుద్యోగులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3వేలు చొప్పన నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించు కున్నారని తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి వుందన్నారు. నిరుద్యోగ భృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందు దామని నిరుద్యోగ భృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందన్నారు. రాష్ట్రంలో 18 నుండి 50సంఎఎల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం. నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపునిస్తున్నదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేసి అమరావతిని ఫ్రిజోన్ ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం, నిరుద్యోగ అర్జీ స్వీకార కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, యువజన సంఘం మండల నాయకులు రఫీ, కోమేష్, నరేష్, రాజీవ్, ఆంజనేయులు రవి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో
## ఎంఈఓ కు వినతి పత్రం అందజేత
### పి డి ఎస్ యు కార్యదర్శి మునిస్వామి





ఆలూరు : ఆలూరు పట్టణంలో గుర్తింపు లేకుండా నడుపుతున్న కళాశాలలను వెంటనే సీజ్ చేయాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండా నడపడమే కాకుండా, అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు, కళాశాలలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నాడు స్థానిక ఎంఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రగతిశీల విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఎంఈఓ కోమలాదేవి చిరంజీవి వారి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి పి డి ఎస్ యు కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా అనుమతులు పొందకుండా నడుపుతూ వారు చెప్పిన ఫీజులు కట్టాల్సిందే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా వర్షం పడితే పుట్టగొడుగులు ఎట్లా పుట్టుకొస్తాయో ఆ విధంగా ప్రతి సందుకు పది పాఠశాలలు, పుట్టుకొస్తున్నాయని. వాటికి ఎటువంటి అనుమతులు లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్నారని అంతేకాకుండా విద్యాశాఖ అధికారులు జారీ చేసిన జీవో నెంబర్ 1 నితుంగలో తొక్కి పాఠ్యపుస్తకాలు,నోట్స్ పుస్తకాలు మరియు దుస్తులు పేరుతో వేలకు,వేల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారని, కానీ విద్యాశాఖ అధికారులు ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని, విద్యాశాఖ ఉన్నటువంటి ప్రతి ఒక్క స్కూళ్లను తనిఖీలు నిర్వహించాలని ప్రవేట్ కార్పొరేట్ విద్యార్థులు లతో ఫ్రీ సీటు వచ్చిన వారితో కూడా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజు కట్టిన తర్వాత కూడా విద్యార్థుల టిసి ఇవ్వాలంటే 500 కట్టాల్సిందే లేదంటే టీసీ ఇవ్వము ప్రైవేటు స్కూల్ యజమాన్యం అంటున్నారు. వెంటనే విద్యార్థులకు న్యాయం చేయకపోతే పి డి ఎస్ యు గా డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ప్రసాద్ నాయక్, వర్మ నాయక్, ఉచ్చిరప్ప, మనోహర్, అనిల్, సుధాకర్, వంశీ, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

కర్నూలు : మోడీ సర్కార్ ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వి. మల్లికార్జున పిలుపునిచ్చారు. అనంతరం కర్నూలు నగరంలో అంబేద్కర్ భవన్ నందు జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి వి.మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా విచ్చేసిన పీ డీ ఎస్ యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేషాఫణి మాట్లాడుతూ దేశంలో ఫాసిజం రూపంలో నియంతృత్వం దారుణంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ఈరోజు ఎమర్జెన్సీకి 50 ఏళ్లు నిండిన సందర్భంగా ఫాసిస్టు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. నేటి తరం అత్యంత దుర్మార్గమైన ఎమర్జెన్సీ నిర్బంధం గురించి విన్న వాళ్లే కాని చూసిన వాళ్లు కాదని అన్నారు. పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ మాట్లాడుతూ ఆనాడు 1971లో రాయబరేలి నియోజకవర్గం నుండి ఇందిరా గాంధీ రిగ్గింగ్ చేసి గెలిచారని, 1975లో కోర్టు తీర్పు రావడమే కాకుండా ఆరేళ్లపాటు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధించిన నేపథ్యంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీని విధించిందన్నారు. 170 మంది పార్లమెంట్ సభ్యులను జైల్లో బంధించి, మరో రెండు లక్షల మంది రాజకీయ నాయకులను జైల్లో కుక్కిందన్నారు. మన రాష్ట్రంతో సహా దేశవ్యాప్తంగా వందలాదిమంది విప్లవకారులను కాల్చి చంపారని, సభలకు, ఊరేగింపులకు, చిన్నపాటి హాల్ మీటింగ్ లకు కూడా అవకాశం లేకుండా ఇందిరాగాంధీ





ప్రభుత్వం చేసిందన్నారు. పత్రికలపై కూడా తీవ్రమైన ఆంక్షలు విధించారని, ఆనాడు పత్రికలు ఎలాంటి వార్తలు ప్రకటించకుండా మొత్తం బ్లాక్ పెయింట్ తో నిరసన వ్యక్తం చేస్తూ పత్రికలు ప్రింట్ చేసారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు నన్నారు. అనేక ప్రజా పోరాటాల ఫలితంగా, ప్రజాస్వామ్య ఉద్యమాల కారణంగా ఎమర్జెన్సీని నాడు ఎత్తివేశారని గుర్తు చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాణి మాట్లాడుతూ నేడు బిజెపి పాలనలో అంతకుమించి నిర్బంధం అమలు జరుగుతున్నదని, కగార్ పేరుతో వందల మందిని కాల్చి చంపుతున్నారని, ఊపా పేరుతో వేల మందిని జైల్లో బంధిస్తున్నారని అన్నారు. బిజెపి, అరెసెస్ ల కేంద్ర ప్రభుత్వం మెజారిటీ మతం పేరుతో విద్వేషాలు రగిలిస్తూ మైనారిటీ మతాలపై దాడులు చేస్తూ మత ఘర్షణలు సృష్టిస్తున్నదన్నారు.

దేశములోని పరిశ్రమలను, సంస్థలను, బ్యాంకులను చివరకు దేవాలయ భూములను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నదన్నారు. ప్రశ్నించే వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తూ మోదీ ప్రభుత్వం నియంతృత్వంలో ఇందిరా గాంధీని మించి పోయిందన్నారు. ప్రజాస్వామ్య ప్రియులపై దాడులు చేస్తూ, జైళ్లలో బంధిస్తున్నదన్నారు. నాటి ఎమర్జెన్సీకి మించి నిర్బంధాన్ని, నియంతృత్వాన్ని ఫాసిజం రూపంలో అమలు చేస్తున్నదని కావున ఎమర్జెన్సీ వ్యతిరేకిస్తూ జూన్ 26న ఈరోజు ఫాసిస్టు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు. రాబోవు కాలంలో ఫాసిస్టు నిర్బంధకాండకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు అందరూ ఐక్యంగా పోరాడాలని తెలియజేశారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన కూటమి ప్రభుతం ఎన్నికల హామీలను అమలు చేయకుండా బిజెపి నియంతృత్వ విధానలను బలపరుస్తుందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా కూడా పోరాడాలని అన్నారు. ఈ ఫాసిస్టు వ్యతిరేక సభలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటస్వామి తదితరులు ప్రశాంగించారు. ఈ కార్యక్రమంలో ఇప్టు ప్రసాద్, పట్టణ పేదల సంఘం కన్వీనర్ రాజు, పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, ఉపాధ్యక్షుడు రమణ , ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, సురేష్ నాయక్, నాయకులు రవి, బాబు, విజయ్ మొదలైన వారు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలీ

కర్నూలు : : డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా చట్టపరమైన అవగాహన కార్యక్రమం విశ్వ భారతి మెడికల్ కాలేజీ పెంచికలపాడు వారు అంతర్జాతీయ మదకద్రవ్యా దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి (మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులకు న్యాయ సేవలు) పథకం, 2015 గురించి వివరించారు. అందరూ ఆలోచించి ఇతరులను ఆలోచింపచేసి మీవంతు సహాయ సహకారాలను అందిస్తూ మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని, తద్వారా మనదేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డ్రగ్స్... మాదక ద్రవ్యాలు... ఈ మాట విననివాళ్లు లేదా ఈ పేరు తెలియనివాళ్లు అరుదు. తమాషాగా మొదలై అది లేకుంటే బ్రతకలేమనేంత బానిసలుగామార్చే శక్తి ఈ మహమ్మారి డ్రగ్స్ కు కలదని తెలిపారు. అనంతరం మెడికల్ కాలేజీ విద్యార్థులకు ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి విద్యావ్యవస్థలలో ర్యాగింగ్ దానికి సంబంధించిన శిక్ష లు నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తులపై భారతీయ శిక్షాస్మృతి ప్రకారం వారికి జైలు శిక్ష లేదా





జరిమాన లేదా రెండు విధింపబడతాయని తెలిపారు నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిణామం మారుతుందని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగ్ లో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధింపబడుతుందని దీనివల్ల విద్యార్థులకు భవిష్యత్తులో సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. విశ్వభారతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ వివిధ వయసులవారు, రకరకాల స్థాయిల్లో ఉన్నవారు ఈ మత్తుపదార్థాల బారినపడి అన్ని రకాలుగా పతనమౌతూ, తమ కుటుంబ సభ్యులకు మనోవేదన మిగులుస్తున్నారన్నారు. సైక్రియాటిస్ట్ డాక్టర్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రగ్స్ మాఫియాలు విద్యాసంస్థల్ని, వాటిలోని విద్యార్థుల్ని లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా చెలరేగిపోతున్నయన్నారు . నోడల్ ఆఫీసర్ డాక్టర్ మునీరుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణా గురించి మరియు మాదకద్రవ్యాల వాడకం వలన వచ్చే దుష్పరిణామాల గురుంచి వివరించి దాని వలన వచ్చే ప్రమాదాల గురుంచి అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాలను వాడటం వలన వారు తనను తానూ అదుపు తప్పి వారందరూ ఆరోగ్యాన్ని చెడకోట్టుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ప్రజా వినియోగ సేవల కోసం ఈ శాశ్వత లోక్ అదాలత్ పనిచేస్తుందని తెలిపారు.న్యాయ సేవా సంస్థల చట్టం 1987 లో పేర్కొన్న 10 సేవలు పై అవగాహన కల్పించారు. అనంతరం ప్యారా లీగల్ వాలంటీర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు ర్యాగింగ్ కు వ్యతిరేకంగా మరియు అంతర్జాతీయ మాదకద్రయ్య వ్యతిరేక

## ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పంపిణీ చేశారు.



కర్నూలు జిల్లా : నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాలకు చెందిన 12 మంది బాధితులకు మంజూరైన రూ. 9.84 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. - వైద్యానికైన ఖర్చులు చెల్లించి ఆర్థిక ఉపశమనం కలిగించారంటూ బాధితులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లబ్ధిదారుల వివరాలు :**



శ్రీ వడ్డే తరుణ్ %- ?35,000 -% కనకవీడు పేట (వీ), నందవరం శ్రీమతి మడుగుంట చందన %- ?28,000 -% సొగనూర్ రోడ్, ఎమిగనూరు శ్రీ తగారం ప్రవీణ్ %- ?26,772 -% గంగవరం (వీ), నందవరం శ్రీ చాకలి భీమన్న %- ?15,000 -% ఇబ్రహీంపురం (వీ), నందవరం (ఎం) శ్రీమతి బండ రాములమ్మ %- ?31,724 -% ఎన్టీఆర్ కాలనీ గేట్, ఎమిగనూరు శ్రీ బోయ సంజన్న %- ?1,10,758 -% గాజులదిన్నె (వీ), గోనెగండ్ల (ఎం) శ్రీ కె. కుమార్ %జ/రా% అవుల శాంతమ్మ %- ?1,50,000 -% పుట్టపాశం (వీ), గోనెగండ్ల శ్రీ కేటికే పీరన్న %- ?98,310 -% సొగనూర్ (వీ), ఎమిగనూరు మండలం శ్రీ బి. మొహమ్మద్ లియన్ %- ?1,78,036 -% దేవనకొండ శ్రీ పల్లవి సీమన్ %- ?50,878 -% హరిజనవాడ, ఎమిగనూరు శ్రీ బోయ పెద్ద హనుమంతు %- ?59,580 -% రాయచోటి (వీ), నందవరం బిశ్రీమతి కీల శృతి %జ/రా% కీలా గోరెంట్ల %- ?2,00,000 -% పెద్ద నేలటూరు, గోనెగండ

## బీసీ హెచ్ డబ్ల్యూఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గా సత్యనారాయణ రాజు ఎన్నిక



కర్నూలు :: బిసి సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమాధికారుల సం ఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. స్థానిక బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా పాలెగార్ సత్యనారాయణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం పాలెగార్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా వసతి గృహ సంక్షేమాధికారులందరూ ఐకమత్యం గా విధులు నిర్వహించాలన్నారు. సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, బిసి సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమాధికారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఏ సంక్షేమ అధికారికైనా సమస్య వచ్చిన సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అందరికీ అందుబాటులో ఉంటుందని ఉన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా మూడోసారి ఎన్నుకున్నందుకు జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ అధికారులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## భాష్యం విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి పిడి ఎస్ యు
### - పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్



ఆదోని : కర్నూల్ నగరంలో డాక్టర్స్ కాలనీ నందు భాష్యం పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అడ్మిషన్స్ కొరకు ఎంట్రెన్స పరీక్ష నిర్వహిస్తూ, ఫీజుల దోపిడీ చేస్తున్న భాష్యం పాఠశాలపై చర్యలు చూసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడి చేస్తున్న భాష్యం పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాల్సినటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలు నేడు నగరంలో ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటూ నర్సరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కూడా పరీక్షల ఒత్తిడి తీసుకొస్తున్న భాష్యం పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో అంగట్లో సర్కుల్లాగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, టై లు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ఫీజులు విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారని అన్నారు. కావున తక్షణమే విద్యాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు నగర అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్, అస్లాం భాష, విష్ణు, రఘు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక భూమితో సరిహద్దు కలిగిన వ్యక్తుల భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించిన మండల రెవిన్యూ సర్వేయర్-వాహిద్ గారులి



కర్నూల్ ఎమ్మిగనూరు గత సంవత్సరం సెప్టెంబర్ నెల 14వ తేదీన హిందూ రుద్ర స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులకు మరియు స్మశాన వాటిక భూమితో సరిహద్దును పంచుకుంటున్న ప్రైవేట్ వ్యక్తులకు మధ్యన సరిహద్దు నిర్ధారణ వివాదం జరిగి ఇరువురు పోలీస్ స్టేషన్ మెట్లెక్కగా... వివాద పరిష్కారంలో భాగంగా నాటి పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డి గారు స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులతో మాట్లాడుతూ... వివాద పరిష్కారంలో భాగంగా ప్రైవేట్ వ్యక్తులకు తమ భూమి సరిహద్దులను సర్వే చేయించుకొనుటకు తగిన సమయం ఇవ్వాలని సూచించడం జరిగింది. ఇందుకు పరిరక్షణ కమిటీ నాయకులు కూడా అంగీకరించడం జరిగింది..... ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు హిందూ రుద్ర స్మశాన వాటిక భూమి సర్వే నెంబర్ 183/%అా% తో సరిహద్దును పంచుకుంటున్న సర్వేనెంబర్ 195/2%ఎ% లోని భూమితో సంబంధం కలిగిన వ్యక్తులు తమ స్థలాల సర్వే నిమిత్తం రెవిన్యూ అధికారులకు పెట్టుకున్న అర్జీ మేరకు.. ఈరోజు మండల సర్వేయర్ వాహిద్ గారు తన సిబ్బందితో కలసి సర్వే నిమిత్తం అర్జీ పెట్టుకున్న వ్యక్తులు మరియు హిందూ రుద్ర స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకుల సమక్షంలో సర్వేచేసి సరిహద్దులను నిర్ధారించడం జరిగింది.

## కురుకుంద గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.



ఆత్మకూరు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఇంచార్జ్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు గారి సలహా మేరకు జాతీయ నాయకులు రాబిన్సన్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల దరగయ్య మాదిగ సహకారంతో కురుకుంద గ్రామంలో ఆత్మకూరు మండల ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు వాదం. నాగ శేషులు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లి బుజ్జి అధ్యక్షతన కో ఇన్చార్జీలు జిల్లా నాయకులు కే నాగయ్య మాదిగ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాష పోగుల చిన్న వెంకటరమణ మాదిగ.వి పుల్లయ్య మాదిగ సి నాని మాదిగ ఎన్ శ్యామ్ మాదిగ ఎం ఆధ్వర్యంలో కురుకుంద గ్రామంలో ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వనమాల .రక్షకుడు మాదిగను మరియు ముఖ్య నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా ఎం ఎస్ పి గ్రామ అధ్యక్షుడిగా వనమాల.లింగస్వామి మాదిగను మరియు ముఖ్య నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశములో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ మన పిల్లలకు మనం సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలను అన్నగారి ఆదేశాల ప్రకారంగా వారికి సక్రమంగా అందేటట్టు చూసి మన పిల్లల భవిష్యత్తు కోసం మనందరం కూడా నడుము కట్టి ఆముందుకు కొనసాగాలని అందుకు మనం ఎంతో కృషి చేయాలని తెలియజేశారు.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం



కర్నూలు : : యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ అధ్యక్షతన రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 151 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ దళిత బహుజనులకు ప్రజాస్వామిక తాత్విక పునాది మీద సామాజిక న్యాయం ఏర్పరచి ప్రజల రాజుగా నిలిచిపోయిన మహనీయులు సాహు మహారాజ్ అని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక కమిటీ సభ్యులు ఇలాంటి మహనీయుల ఆలోచన విధానంలో ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.అలాగే మహిళా ఐక్య వేదిక సభ్యులు నడుచు కోవలసిన పద్ధతులపై మహిళా ఐక్య వేదిక విధి విధానాలను వివరించి మహిళా ఐక్య వేదికను నిజాయితీతో నిబద్ధతతో ముందుకు తీసుకెళ్లాలని ఆమె కార్యవర్గాన్ని కోరారు. కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, మహిళా ఐక్య వేదిక బలోపేతానికి సభ్యులు శ్రమించాలని మండల జిల్లాల కమిటీకి తెలియజేశారు. అలాగే మహిళలు తమ ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని, మరోవైపు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కటికె భాను, సుంకమ్మ, ఆకుతోట పద్మావతి, ఉసేన్ బీ , ఎలీశమ్మ , ఈరమ్మ, దస్తగిరమ్మ, కొమ్ము పెద్దక్క, షేకున్ బీ, మరియమ్మ, లక్ష్మీ, రేవతి, రంగమ్మ , ఖాసిమ్ బీ, ఖాజాబీ , కళావతి, వెంకట లక్ష్మీ ,వరాలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దాం

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు

సత్యవేడులో డ్రగ్స్ - మారక ద్రవ్యాలు నివారణ దినోత్సవ ర్యాలీ




సత్యవేడు : మానవ సమాజానికి హాని కలిగించే డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ డ్రగ్స్ - మారక ద్రవ్యాలు అక్రమ రవాణా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యవేడు లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే హాని పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డ్రగ్స్, మారక ద్రవ్యాలు వినియోగించడం వల్ల ప్రాణాంతక వ్యాధులకు గురై కుటుంబాలు నాశనమైతున్నాయన్నారు. వీటితో పాటు డ్రగ్స్ వినియోగించే వ్యక్తులు సమాజంలో క్రూరంగా ప్రవర్తించి నేరాలు - ఘోరాలు ఎక్కువైయ్యే పరిస్థితి తలెత్తుతుందన్నారు. ఇన్ని విధాలుగా మానవాళికి హానిని కలిగించే డ్రగ్స్, మారక ద్రవ్యాలు అక్రమ రవాణా, వాటి వినియోగం సమూలంగా నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమైఖ్యంగా కృషి చేస్తే ఈ డ్రగ్స్ మహమ్మారిని తప్పక తరిమికొట్టవచ్చని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్లకార్డులు, బ్యానర్లు చేతబూని, విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి సత్యవేడు పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కావాలి.




పీలేరు : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం పీలేరులోని గ్రామపంచాయతీ కార్యాలయం సమావేశం మందిరంలో తహసిల్దార్ శివకుమార్ ఎంపీడీవో శివశంకర్ అర్బన్ సీఐ యుగంధర్ ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి,ఎన్సిసి, వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం పర్యవసానాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ఉక్కు పాదం మోపడంతో పాటు డ్రగ్స్ నిర్మూలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతకు అవగాహన కల్పించాలని ఈగల్ చట్టం తీసుకువచ్చారని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి గాంధీ వలయం వరకు ప్ల కార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూభారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ర్యాలీలో పాల్గొన్న అందరి చేత డ్రగ్స్ నిర్మూలనకు, ఆక్రమ రవాణా వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి, నల్లారి రియాజ్, అమర్నాథరెడ్డి పోలిశెట్టి సురేంద్ర, ఎస్ఎం భాష, వసంతాల రాజా, సిపిఎం వెంకటేష్ శ్రీకాంత్, ఎస్ఐ లోకేష్, పోలీసు, ఎక్సైజ్ శాఖ, ఎన్సిసి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు, వివిధ కళాశాల విద్యార్థులు వివిధ పార్టీల మహిళామణులు సామాజిక సేవా సభ్యులు జయచంద్ర, హోంగార్డు సిబ్బంది ద్వారకా, రమణ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంటీ డ్రగ్స్ నివారణకు విద్యార్థులతో ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న అధికారులు




ఆలూరు: ఆలూరు పట్టణంలోఅంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కాకూడదని మత్తు పదార్థాల వలన జీవితంలో చాలా కోల్పోతారు అన్నారు. ఆలూరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ పీడీ చిరంజీవి, ఎమ్మార్వో, ఎంపీ,డీవో, సిఐ, ఎస్ఐ, ఎక్సేంజ్ సీఐ, ఎస్ఐ, రెవిన్యూ డిపార్ట్మెంట్ మరియు సచివాలయ సిబ్బంది, ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు సహకారంతోఆలూరు సాయిబాబా గుడి దగ్గర నుండి చెక్ పోస్టసెంటర్ వరకు యాంటీ డ్రగ్స్ ర్యాలీలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేన్నంగి,నరసప్ప గుర్రం రామాంజనేయులు చేన్నంగి, హనుమప్ప. రాము యాదవ్ మండంల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలి

రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా చెల్లించాలి

స్త్రీ నిధి రుణాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

సంక్షేమ పథకాలపై ఎగతాలి చేసిన నోళ్లు ఇప్పుడు మూసుకుంటున్నాయి






రాప్తాడు : కూటమి ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను ప్రతి ఒక్క సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలో స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని 198మహిళా స్వయం సహాయక సంఘాలలోని 441మంది సభ్యులకు 4.38కోట్ల స్త్రీనిధి ఋణాలు పంపిణీ చేశారు. మహిళలతో మాట్లాడి రుణాల ద్వారా ఎలా ఉపాధి పొందుతున్నారన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు కనీసం ఇంటి అవసరాలకు కూడా... తమ భర్తల మీద ఆధారపడేవారని అయితే ఇప్పుడు వారే ఆర్థిక అభివృద్ధి సాధించి భర్తలు కూడా వారిపై ఆధారపడే స్థాయికి వచ్చారన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఆయన ఆరోజు డ్వాక్రా సంఘాలు తీసుకురావడం వల్లే మహిళలు... స్వయం ఉపాధితోపాటు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారన్నారు. తమ పిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం రుణాలు పొందిన మహిళలు... వాటిని ఇంటి అవసరాలకు కాకుండా.. ఏదైనా వ్యాపారానికి లేదా ఉపాధి పొందే విధంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మీరు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోకపోతే తిరిగి చెల్లించడం కూడా కష్టమవుతుందన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణానికి క్రమం తప్పకుండా కంతులు చెల్లించాలని సూచించారు. మహిళలకు ఈ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ 15వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ పథకం ఇంకా ఎవరికైనా రాకపోతే.. అందుకు గల కారణాలు కనుక్కోవాల్సిన బాధ్యత టిడిపి నాయకులు తీసుకోవాలన్నారు. వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూడాలన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. నిన్నటి వరకు నీకు 15 వేలు, 15వేలు అని ఎగతాలి చేసిన వారి నోళు ఇప్పుడు మూసుకుంటున్నాయన్నారు. ఎవరైనా ఇంకా దీని గురించి మాట్లాడితే మహిళలు నిలదీయాలన్నారు. మహిళలు తమ పిల్లల మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలని... వారు చదివే చదువు, వారి ప్రవర్తన, కదలికల గురించి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# గంజాయిని రాష్ట్రానికి పరిచయం చేసిన పార్టీ వైసీపీ

యువత మాదక ద్రవ్యాల కు బానిస అవ్వడానికి

పులివెందుల ఎమ్మెల్యే జగనే కారణం

మాదకద్రవ్యాల దగ్గరకు వెళితే కుటుంబం గుర్తుకు రావాలి .

ఎన్డీఏ కూటమి ఏర్పడడంతో గంజాయిని పూర్తిగా నిర్మూలించాం

ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

సందర్భంగా ర్యాలీ నిర్వహించిన మంత్రి సవిత .




పెనుకొండ : గంజాయిని రాష్ట్రానికి పరిచయం చేసిన పార్టీ వైసీపీ మంత్రి సవితమ్మ తెలిపారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా దర్గా సర్కిల్ తెలుగు తల్లి సర్కిల్ వరకు విద్యార్థులు ,మహిళా సంఘాలు అధికారులు కలిసి నిర్వహించిన మంత్రి సవితమ్మ.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మీడియా తో మాట్లాడుతూ సమాజానికి చెడు చేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. అందరూ కలసి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగ పని చేయాలంటు ప్రతిగ్న చేయించారు,మాదక ద్రవ్యాలు వాడిన వారు తన అమ్మ,సోదరి,కూతురు అని చూడకుండా ఎన్నో అఘాయిత్యాలకు పాటు పడ్డారని,గత ప్రభుత్వ హయంలో జగన్ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు కాకుండా మాదక ద్రవ్యాల ప్రదేశ్ గా మార్చారన్నారు. గత ప్రభుత్వంలో గంజాయి పంటలు వేసి,గంజాయిని పండించి యువత భవిష్యత్తుని నిర్వీర్యం చేసారని,ఇప్పటి ప్రభుత్వంలో గంజాయిని కట్టడి చేసామని,గత ప్రభుత్వం లో 11 వేల ఎకరాల్లో గంజాయి పండించిందన్నారు,మాదక ద్రవ్యాలు వాడిన,వాటితో వ్యాపారాలు చేసిన ఎంతటి వారినైనా వారి పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు,గంజాయి గురించి తెలీయక పంటలు పెట్టిన వారికి ఉపాధి చూపించి,సంఘ విద్రోహమైన మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకుండా వారికి భవిత చూపిన ఘనత కూటమి ప్రభుత్వందని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మహిళలు, మహిళా సంఘాల నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్లే రాష్ట్రంలోకి గంజాయి వచ్చింది

యువత ఈ వ్యసనానికి బానిసై జీవితాల్ని పాడుచేసుకోవద్దు

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ

కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి, విద్యార్థులు, పోలీసులు




రాప్తాడు : గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్లే రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవం చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎంపిడిఓ కార్యాలయం సర్కిల్ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వాక్ థాన్" ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సిఐ శ్రీధర్, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి ఎస్ఐలు, పోలీసులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో మాదకద్రవ్యాలు అన్నవి రాష్ట్రంలో కనిపించేవి కావని... వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం స్వార్థ ప్రయోజనాల వల్ల గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయాలు చేశారన్నారు. దీని నిర్మూలనకు కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ ఈగల్ టీం ద్వారా అనేక చర్యలు తీసుకుందన్నారు. ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కొంతమంది గంజాయి సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వాటి పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత ఈ మత్తులో పడి జీవితాలని నాశనం చేసుకోవద్దని ఆమె సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉంటూ.. ఇలాంటి వాటి జోలికి వెళ్లకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు డిఎస్పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, వాడకంపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోందన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయికి బానిసలుగా మారవద్దని డీఎస్పీ సూచించారు.....

# అంతర్జాతీయ ప్రమాణాలతో విఆర్సి పాఠశాల సిద్ధం

విఆర్సి పాఠశాలను ప్రారంభించనున్న నారా లోకేష్

రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో కలిసి పరిశీలించిన కుమార్తె షరిణి

భారతదేశంలోనే నెల్లూరు స్కూల్స్ ను మోడల్ గా నిలబెట్టడమే లక్ష్యం

వి ఆర్ సి పాఠశాలకు 5000 మంది దరఖాస్తులు

1050 మందికి నిరుపేదలకు మాత్రమే అవకాశం కల్పించినట్టు వెల్లడించిన మంత్రి

శరవేగంగా పనులు పూర్తి చేసిన ఎన్సిసి సిబ్బందిని అభినందించిన మంత్రి నారాయణ

విఆర్సి ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి





నెల్లూర్ : అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమవుతున్నటువంటి వీఆర్సీ పాఠశాలను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మరియు కుమార్తె షరిణి కలిసి పరిశీలించారు.. సర్వాంగ సుందరంగా వీఆర్ హై స్కూల్ ప్రారంభానికి సిద్ధమైంది. క్రీడా మైదానం ఎంతో ఆకర్షియంగా ఉందని.. డిజిటల్ విద్యను అందించేందుకు.. గదులు ల్యాబ్లు.. మ్యూజిక్, డాన్స్ రూములో ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాలను పరిశీలించిన మంత్రి ముందుగా వీఆర్సి పాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులకు బోధన అంశాలు పిల్లల సంరక్షణపై వారికి దిశా నిర్దేశం చేశారు.. విఆర్సి ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు ఎన్సిసి సిబ్బంది , కార్పొరేషన్ అధికారులు విఆర్సిని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు.. పనులను శరవేగంగా నిర్వహించినందుకు ఎన్సిసి సిబ్బందిని మంత్రి అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమవుతున్నటువంటి విఆర్సిని విస్తృత ప్రచారం చేసిన మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అడ్మిషన్స్ కోసం 5000 మంది దరఖాస్తు చేసుకున్నారని.. అయితే వాటిలో 1050 మంది నిరుపేదలైనటువంటి వారికే అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.. వి ఆర్ సి తరహాలోనే సిటీలో మరో పదకొండు హై స్కూల్ పాఠశాలలను ఏడాది లోపు సిద్ధం చేస్తామని తెలిపారు.. వచ్చే నాలుగేళ్లలో మిగిలిన స్కూల్స్ ని కూడా ఆధునికరిస్తామని.. భారతదేశంలోనే నెల్లూరు స్కూల్స్ ను మోడల్గా నిలబెట్టడమే లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి ఘంటాపదంగా తెలిపారు.. ఈ అవకాశం కల్పించినటువంటి సీఎం చంద్రబాబు నాయుడు గారు, విద్యాశాఖ మంత్రి లోకేష్ గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు క్లాసులు ప్రారంభిస్తామని.. బుధవారం ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు క్లాసులు ప్రారంభమవుతాయని.. అదేవిధంగా గురువారం రోజు నర్సరీ తరగతులు నిర్వహిస్తామని, ఆరో తేదీ విద్యా శాఖ మంత్రి హై స్కూల్ ను ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,వీఆర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్రావు ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసి విజేతా రెడ్డి ,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా ,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,45 వ డివిజన్ కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేపట్టాలి

30వ తేదీ లోపల ఈ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం రూరల్ లోని కామారుపల్లిలో 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..



అనంతపురం,: 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని కామారుపల్లి గ్రామంలో 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని, కార్డుదారురాలికి రేషన్ సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలని ఆదేశించారు. 65 సంవత్సరాల పైబడిన వారు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారు ఎవరు కూడా ఎఫ్.పి షాపు వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. ఎవరికి సంబంధించిన వారి బియ్యం, చక్కెరలాంటి రేషన్ సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్లి చేర్చాలన్నారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాల పైబడి ఉంది కాబట్టి మీరు షాపుకు వెళ్లాల్సిన అవసరం లేదు, ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారు, ఈ విషయం మీకు తెలియజేశారా అంటూ రేషన్ కార్డుదారురాలు నారాయణమ్మను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యత బాగుందా, బియ్యంతో ఏం చేస్తారు? అన్నం వండుకుంటారా, అంటూ పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చే 2.5 కిలోమీటర్ల రోడ్డును 16 లక్షల రూపాయలతో డిఎంఎఫ్ ఫండ్స్ కింద మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మోహన్ రావు, ఎఫ్.పి షాపు డీలర్ యమున, విఆర్ఓ రామకృష్ణ, ఆర్ఐ సందీప్, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సావాసం



"అమ్మగారూ.."రాజమ్మ పిలుపుతో, చేనంతా కలియ చూస్తున్న జానకమ్మ ఉలిక్కిపడింది. "ఈ మిరప చేను మాదే అమ్మగారూ! అరెకరం ఉంటది. మిర్చి ఏరడానికి కూలి మదుసులు దొరుకుతలేరు. అందరి తోటలు ఇప్పుడే కోతకొస్తయి కదా! గందుకని కైకిలికి కొద్దిమందే దొరికింద్రు" అన్నది రాజమ్మ. మిరప తోటలో ఎర్రగా పండిన మిరపపండ్లు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఊరికి దగ్గరలోనే ఉన్నది ఆ చేను. "ఏం పని లేకుండ, ఇంటికాడ ఉత్తగనే కూసుంటే ఏం తోస్తది అమ్మగారూ! పాత ఇసయాలన్నీ యాదికొచ్చి గుబులైతుంటది. జర గిట్ల అటు, ఇటు తిరుగుతా ఉంటే మదికి కాస్త ఊరట వస్తది. గందుకనే నిన్ను ఇక్కడికి తోలుకొచ్చిన" అన్నది రాజమ్మ. లింగాపురం చిన్న గ్రామం. అతని కుమారుడైన వరదాచార్యులు కూడా తండ్రితోపాటు గుడికి వెళ్లేవాడు. అలా వెళుతూ అర్చకత్వం, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. ఆ ఊరిలో శ్రీవైష్ణవుల కుటుంబాలు, బ్రాహ్మణుల కుటుంబాలు మరో నాలుగు ఉన్నాయి. కాలక్రమేణా దొర ఏర్పాటు చేసిన గుడిమాన్యం, ఊరి రాజకీయాలలో హరించుకుపోయింది. తిరువెంగళాచార్యుల అనంతరం వరదాచార్యులు అర్చకత్వానికి వచ్చేసరికి.. గుడికి వచ్చే ఆదాయం శూన్యమైపోయింది. గుడిలో రోజూ దీపం ముట్టించాలన్నా.. వరదాచార్యులే తన చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరదాచార్యులకు జానకమ్మతో వివాహం జరిగిన తర్వాత, కుటుంబ జరుగుబాటే కష్టమైపోయింది. గుడి అర్చకత్వంతోను, పౌరోహిత్యంతోను, ఒక కుటుంబం జీవించగలగడం చాలా కష్టమని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈలోగా కొడుకు వెంకటాచార్యులు, కూతురు గోదాదేవి జన్మించారు. "ఏమండీ! ఈ అర్చకత్వంతో మనం బతకడం, పిల్లలను చదివించుకోవడం కష్టం అవుతూ ఉంది కదండీ. మన ఊర్లో ఉన్న మన బంధువులు, బ్రాహ్మణ కుటుంబాలు కూడా పట్నానికి వలస పోతున్నారు కదండీ. మనం కూడా పట్నానికి వెళ్లి బతుకుదెరువు వెతుకుందామండీ" అంటూ బతిమిలాడింది జానకమ్మ. "ఈ వరదరాజ స్వామి గుడి, అర్చకత్వం మా తండ్రిగారి కోరిక మేరకు మన కుటుంబానికి లభించిన అదృష్టం. ఇదంతా వదిలేసి, ఇప్పుడు అర్ధంతరంగా వెళ్లిపోతే ఆయన ఆత్మ శాంతిస్తుందంటావా జానకీ " అన్నాడు వరదాచార్యులు. "ఆత్మల శాంతికోసం ఆలోచిస్తే, మన ఆత్మారాముడు ఎలా శాంతిస్తాడండీ? పిల్లలకు రెండు పూటలా కడుపునిండా తిండి పెట్టుకోవాలి కదా? పట్నంలో ఏదో ఒక పని చేసుకొని బతకవచ్చు. ఈ అరుపులకు, అలికిడికి రాజమ్మ బయటికి వచ్చింది. "ఏమైందిరా మల్లిగా! అయ్యగారికి ఏమైంది?" అడిగింది రాజమ్మ. "ఏమోనత్తా! గంట కొట్టుకుంటా కొట్టుకుంటా గట్లనే పక్కకు ఒరిగిపోయిండు. ఎంత పిలిచినా పలుకుతలేడు" అన్నాడు మల్లిగాడు. "అమ్మగారూ పద.. పొయ్యి చూద్దాం" అంటూ జానకమ్మను తీసుకొని వెళ్లింది రాజమ్మ. గుడిలో అచేతనంగా పడి ఉన్నాడు వరదాచార్యులు. రాజమ్మ మల్లిగాణ్ని పంపించి, ఆ ఊర్లో ఉన్న ఆర్ఎంపీ డాక్టరును పిలిపించింది.

డాక్టర్ వచ్చి పరీక్షించాడు.

"ఇది పక్షవాతం స్ట్రోక్ లాగా ఉన్నదమ్మా ! పక్కూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోండి" అని చెప్పి వెళ్లిపోయాడు. రాజమ్మ తన భర్తను పిలిపించి, బండి కట్టించి.. అయ్యగారిని పక్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. జానకమ్మ అంటే రాజమ్మకు చాలా ఇష్టం. ఇద్దరూ దాదాపు ఒకే ఈడువారు. దాదాపు ఒకే సంవత్సరం పెళ్లయి అత్తగారింటికి వచ్చారు. ఆ ఇద్దరి మధ్య స్నేహం బాగా అల్లుకుపోయింది. జానకమ్మ శ్రీవైష్ణవుల ఇంటిపిల్ల కాబట్టి.. రాజమ్మ ఆమెను ఎప్పుడూ గౌరవంగా 'అమ్మగారూ' అని పిలిస్తే.. జానకమ్మ ఆప్యాయంగా 'రాజమ్మా!' అని పిలిచేది. రాజమ్మ సహకారంతో వరదాచార్యులకు చికిత్స చేయించింది జానకమ్మ. అతనికి పక్షవాతం అని డాక్టర్లు చెప్పారు. మంచంలో ఉలుకుపలుకు లేకుండా పడి ఉన్న చెట్టంత మనిషిని చూస్తుంటే గుండెలు ఆర్చుకుపోతున్నాయి జానకమ్మకు. ఇంట్లో తిరుగుతున్న ఇద్దరు చిన్నపిల్లలను చూస్తూ ఏం చేయాలో, జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. పూజారి అక్షతలు చల్లి ఆశీర్వచనాలు పలికేవాడు. ఆ సందర్భంలో ఆ భక్తులలో కనిపించే గౌరవ మర్యాదలు చూస్తున్న వెంకటాచారికి, తన తండ్రి ఎంతో గొప్పవాడని, సాక్షాత్తూ భగవంతుడే అన్న తలంపు కలిగేది. తాము ఎంతో గొప్పవాళ్లం కాబట్టే, అలా గౌరవిస్తున్నారని భావన కలిగేది. కానీ, పక్షవాతం వచ్చి మంచాన పడిన తండ్రిని చూస్తూ ఉంటే.. అమ్మ కూలికి వెళ్లి తెచ్చిన జొన్న గటకతో కడుపులు నింపి, ఆకలి తీర్చుకుంటూ ఉంటే.. జీవితంలో మరోకోణం కూడా ఉంటుందని వెంకటాచార్యులకు అర్థమైంది. ఈ గింజలు గట్క వొండు. అయ్యగారికి, ఈ పిల్లలకు ఇంత తినిపించు. బాధపడతా కూసుంటే ఆకలి తీరదు కదా అమ్మా" అంటూ ఓదార్చి వెళ్లిపోయింది రాజమ్మ.

అప్పటికి రెండు రోజులైంది ఆ ఇంట్లో పొయ్యి రాజేసి. జానకమ్మకు ఆ గింజలే అమృతం లాగా అనిపించింది. జొన్న గటక తినడం పిల్లలకు ఎంతో కష్టమైంది. కొడుకు వెంకటాచార్యులు జొన్న గటక చూసి.. "అమ్మా! ఇది మనం తినే అన్నంలాగా లేదు కదమ్మా" అంటూ మొహం విరిచాడు. "నాన్నగారికి ఆరోగ్యం తొందరగా నయం కావాలంటే.. ఈ ఆహారమే ఇవ్వాలని డాక్టరు చెప్పాడు బాబూ. మరి నాన్నగారికి త్వరగా నయం కావాలి కదా నాన్నా" అంటూ నచ్చచెప్పింది జానకమ్మ. కష్టాల ఊబిలో ఉన్న జానకమ్మకు ఎలాగైనా సహాయం చేయాలని అనుకున్నది రాజమ్మ. కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. అదే విషయం తన భర్తతో మాట్లాడింది. అతడి సలహా నచ్చింది ఆమెకు.

మర్నాడు రాజమ్మ తాను చేనుకు వెళ్లేటప్పుడు..

"జానకమ్మ గారూ! నాతోపాటు చేనుకు పోదాం రా. ఊరికెనే ఇంట్ల కూసుంటే గుబులుగ ఉంటది" అంటూ తనవెంట చేనుకు తీసుకెళ్లింది. అక్కడ ఒక గంట తర్వాత జానకమ్మకు విసుగు అనిపించింది. రాజమ్మ ఒక గంప తెచ్చి జానకమ్మకు ఇచ్చింది. "నాకు కాస్త సాయం చెయ్యండి అమ్మగారూ! ఈ పండు మిరపకాయలు తెంపి బుట్టలో వెయ్యి. ఏదో పని చేస్తా ఉంటే.. మనసు తెరిపిన పడుతది కదా!" అని ప్రోత్సహించింది. చేనులో కూలోళ్లను చూస్తూ కూర్చుంటే, నిజంగానే విసుగు చెందిన జానకమ్మకు.. కాస్త ఏదైనా పని చేస్తుంటే బావుండు అనిపించింది. తనుకూడా వాళ్లతో పాటు కూలి పనికి వెళుతున్నానని. కానీ, ఆ పని కూడా చేయకపోతే, ఆ కాసిన్ని తిండి గింజలు కూడా దొరకవనే సత్యం కూడా అవగతమైంది ఆమెకు.

ఆ విధంగా జానకమ్మను తన పరిధిలోకి తీసుకొచ్చుకున్నది రాజమ్మ.

"మీలాంటి పెద్దోల్లకు సాయపడితే మాకు పోయిన జన్మల పాపాలు పోతాయట తల్లీ" అంటూ జానకమ్మను తనవెంట కూలికి తీసుకొని పోయేది రాజమ్మ. కాలచక్రం తిరిగి పోయింది. వెంకటాచార్యులు చదువు పూర్తయ్యాక.. ప్రభుత్వ ఉద్యోగం దొరికింది. హాస్పిటల్లో రాజమ్మను చూడ్డానికి వెళ్లిన జానకమ్మ.. తన కిడ్నీని రాజమ్మకు ఇస్తానని చెప్పింది. డాక్టర్లు పరీక్ష చేసి.. ఆమె కిడ్నీ సరిపోతుందని చెప్పారు. కానీ, జానకమ్మకు ఇంట్లోంచి వ్యతిరేకత ప్రారంభమైంది.

వరదాచార్యులు, అతని వియ్యంకుడు పరమేశం దీనిని వ్యతిరేకించారు.

"తక్కువ కులం వాళ్లతో సహవాసం చేయడమే దోషం. నిత్యాగ్ని హోత్రంలాంటి మన శ్రీ వైష్ణవ కుటుంబాలకు, ఆ తక్కువ కులం వాళ్లతో సావాసం ఏమిటి? ఇంతకాలం అడిగేవాళ్లు లేరనేగా! ఇప్పుడు ఈ ఇంటికి పిల్లనిచ్చిన వ్యక్తిగా నేనందుకు ఒప్పుకోను. అసలు ఆ తక్కువ కులం వాళ్లతో స్నేహమే నాకు ఇష్టం లేదు. మనవి సంశ్రయణాలు చేసిన సంప్రదాయ కుటుంబాలు. నిత్యం పూజలు, పునస్కారాలు చేసే శ్రీ వైష్ణవులం. ఈ కుల భ్రష్టతకు నేను ఒప్పుకోను. మనవాళ్లు కిడ్నీలు కూడా అలాంటి వారికి ఇవ్వకూడదు" అంటూ ఒంటికాలు మీద లేచాడు పరమేశం. తన బిడ్డను వెంకటాచార్యులకు ఇచ్చి పెళ్లి చేశాడు కాబట్టి.. ఆ విధంగా తన ఆధిక్యతను నిలుపుకోవాలని అతని ప్రయత్నం. నివ్వెరపోయిన జానకమ్మ.. వెంకటాచార్యుల వైపు చూసింది. ఆమె కళ్లలో నీళ్లు లేవు. గత కాలంలో తాము పడిన కష్టం, రాజమ్మతో ఆమె స్నేహం, రాజమ్మ చేసిన సహాయ సహకారాలు అన్నీ కనిపించాయి వెంకటాచార్యులకు. నెమ్మదిగా లేచి వచ్చి, తల్లి భుజం మీద చేయి వేశాడు. తల్లిని దగ్గరికి పొదువుకున్నాడు. ఆమె నుదుట ముద్దు పెట్టుకున్నాడు.

"మామయ్యా! మీ ఆరాటంలో అర్థం ఉన్నది. కానీ మానవత్వం లేదు. మా నాన్నగారికి జబ్బు చేసి, మంచాన పడి ఉన్న రోజున..ఈ విషయంలో మా అమ్మ ఏ నిర్ణయం తీసుకుంటే, దానికి అందరం బద్ధులమై ఉండాలి. ఇష్టం లేనివాళ్లు ఇప్పుడే వెళ్లిపోవచ్చు" అన్నాడు వెంకటాచారి ప్రశాంతంగా.

తూటాల్లాగా వెలువడిన ఆ మాటలలో ఒక నిర్దిష్టమైన నిర్ణయం కనిపించింది. పరిమళ లోపలికి వెళ్లి బ్యాగు తెచ్చి తండ్రికి ఇచ్చి.. గుమ్మం దాకా సాగనంపి వచ్చింది. చెట్టంత కొడుకు నీకు అండగ ఉన్నడు. ఏడవకుండ్రి. కండ్లు తుడ్సుకోండి!" అన్నది రాజమ్మ. "నీ సావాసమే నాకు కొండంత అండ రాజమ్మా!" అంటూ చీర కొంగుతో కళ్లు తుడుచుకున్నది జానకమ్మ.


నెల్లుట్ల రుక్మిణి

కష్టాల్లో ఉన్నవారికి ఎలాగైనా సాయం చేయాలనే తపన.. మానవ జీవితానికి విలువను తీసుకొస్తుంది. అలాంటి తపనతో ఉన్న ఓ నిరుపేద స్నేహితురాలికి, ఆమె ఆప్యాయతకు, స్నేహబంధానికి, సామాజిక అంతరాలు అడ్డురావని చెప్పే కథ.. 'సావాసం'. రచయిత్రి నెల్లుట్ల రుక్మిణి. మనుషులను, జీవితాలను, ప్రకృతిని పరిశీలించడం.. చిన్నప్పటినుంచే అలవాటు చేసుకున్నారు. 50 ఏళ్ల కింద.. ఇల్లెందు క్రాంతి స్కూలు ప్రిన్సిపాల్‌గా పని చేసినప్పుడు.. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసేవారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో కలిగిన పరిచయం.. వీరిలో కథలు రాయాలనే తలంపునకు కారణమైంది. వారు చెప్పిన జీవిత వెతలనే, కథలుగా మలిచేందుకు ప్రయత్నించారు. వీరు రాసిన పలు కథలు.. కొత్తగూడెం రేడియో కేంద్రంలో మూడేళ్లపాటు ప్రసారమయ్యాయి. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. 'వెన్నెల పూలు' బాలగేయ సంపుటి, 'బతుకు ఎతలు' కథల సంపుటిని ముద్రించారు. అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. నిర్మాతగా.. శ్రీ వెంకటేశ్వర మహత్యం, ఈ రాత్రి గడిస్తే చాలు చిత్రాలను నిర్మించారు.

# ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..











ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా,** సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళుంటారు.

# మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?










మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...

మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.





మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

ఇంగువ కలిపిన మజ్జిగ తీసుకోవటం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అనారోగ్యకర ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఈ కారణంగానే బరువు తగ్గుతారు. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మహిళల్లో పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి, తిమ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

# మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..? ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి చాలు..!



వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

## ఆయిల్స్..

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

## మొక్కలు..

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

## ఈ చిట్కాలు కూడా..

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.

# బీఎస్ఎన్ఎల్ నుంచి 4జీ సేవలు




ప్రస్తుతం దేశంలో 5జీ సేవలు విస్తరిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో ప్రధాన టెలికం కంపెనీలన్నీ 5జీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ క్రమంలోనే ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ఆగస్టు నాటికి దేశంలో 4జీ సేవలను తీసుకొచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా 4జీ సేవలకు సంబంధించిన ప్లాన్స్‌ను కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో వివరాలను వెల్లడించారు. ఇంతకీ %దీూచీూ% అందిస్తోన్న ప్లాన్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

రూ. 2,399 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 395 రోజుల వ్యాలిడిటీ లభిస్తోంది. ఈ ప్లాన్‌తో ప్రతి రోజూ 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వీటితో పాటు ప్రతీ రోజూ 2 జీబీ డేటా పొందొచ్చు.

రూ. 1,999 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 365 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. మొత్తం 600 జీబీ డేటా లభిస్తుంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 997 ప్లాన్..

రూ. 997 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 160 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. ప్రతీరోజూ 2 జీబీ డేటా లభిస్తుంది. అలాగే రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు.

రూ. 599 ప్లాన్..

రూ. 599 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే రూ. 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. ప్రతీ రోజూ 3 జీబీ డేటా లభిస్తుంది.

రూ. 347 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 54 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. ప్రతీరోజూ 2 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు ఉచితం. ఇందులో అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 199 ప్లాన్..

రూ. 199తో రీఛార్జ్ చేసుకుంటే 30 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. అలాగే ప్రతీ రోజూ 2 బీబీ లభిస్తుంది.

రూ. 153 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 26 రోజుల వ్యాలిడిటీ వస్తుంది. మొత్తం 26జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 118 ప్లాన్..

# విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్.. క్యూఆర్ కోడ్‌తో బిల్ చెల్లింపు



మొన్నటి వరకు కరెంట్ బిల్లు చెల్లించాలంటే కరెంట్ ఆఫీస్‌కు వెళ్లి లైన్‌లో నిలబడే పరిస్థితి ఉండేది. అయితే ఎప్పుడైతే యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయో అప్పటి నుంచి కరెంట్ బిల్లుల చెల్లింపులు సింపుల్‌గా మారాయి.దఒక క్లిక్‌తో కరెంట్ బిల్లులు చెల్లించే అవకాశం లభించింది. అయితే తాజాగా ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో ఈ సేవలకు అంతరం ఏర్పడింది. థర్డ్ పార్టీ జోక్యాన్ని తగ్గించాలే ఉద్దేశంతో ఫేన్‌పో, పేటీఎమ్ వంటి యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు కుదరవని ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటి వరకు యాప్స్ ద్వారా పేమెంట్ చేస్తున్న వారు ఆందోళన పడే పరిస్థితి వచ్చింది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారులు సింపుల్‌గో ఫోన్‌లోనే బిల్ పేమెంట్ చేసేలా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే టీఎస్‌పీడీసీఎల్ యాప్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించే అవకావం కల్పించింది. అయితే ఇది కాస్త ఇబ్బందితో కూడుకున్న అంశం. కాబట్టి పేమెంట్స్‌ను మరింత సులభతరం చేసే ఉద్దేశంతో కరెంటు బిల్లులపైనే క్యూఆర్ కోడ్ ముద్రించే దిశగా టీజీఎస్‌పీడీసీఎల్ అడుగులు వేస్తోంది. దీంతో మీ కరెంట్ బిల్లుపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి బిల్లును సులభంగా పే చేయొచ్చు. ఏ నెలకు ఆ నెల బిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్ అప్డేడ్ అవుతుంది. ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఇప్పటికే మట్టేవాడ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ (ఈఆర్‌ఓ) వరంగల్, భూపాలపల్లిలో అమలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఈ సేవలను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్యూఆర్ కోడ్ సహాయంతో ఫోన్‌లోని యూపీఐ యాప్స్‌తో స్కాన్ చేసి సులభంగా పే చేసుకోవచ్చు. దీంతో థార్డ్ పార్టీ యాప్‌లు వసూలు చేసే ఛార్జీలను కూడా తప్పించుకోవచ్చు.

# మార్కెట్ లో కల్తీ పండ్లు, కూరగాయలను ఇలా గుర్తించండి..?



ప్రస్తుతం మార్కెట్‌లో కల్తీ లేకుండా ఏదైనా లభించడం చాలా కష్టంగా మారింది. పండ్లు, కూరగాయల్లో కూడా కల్తీ మొదలైంది. మార్కెట్‌లో లభించే పండ్లు, కూరగాయలను పండించడానికి.. వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. ఈ రసాయనాలు నిండిన కూరగాయలు రుచిగా ఉండవు. అలాగే ఆరోగ్యానికి కూడా మంచివి కావు. అయితే కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు అవి స్వచ్ఛమైనవా..? కాదా .? ఎలా గుర్తించడానికి ఈ చిట్కాలు పాటించండి.

మచ్చలు ఉన్న కూరగాయలను కొనవద్దు....

కూరగాయలను పండించడానికి వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. కూరగాయలు పండించడానికి రసాయనాలు వాడితే వాటిపై కొన్ని మరకలు పడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల, మచ్చలు ఉన్న కూరగాయలను కొనడం మానుకోవాలి.

పండ్లను గోరుతో గిల్లడం...

కూరగాయ లోపలోకి మీ గోళ్లను తేలికగా గుచ్చండి. కూరగాయలు తాజాగా ఉంటే, గోరు సులభంగా లోపలికి వెళుతుంది. అయితే కూరగాయలు పాతవి లేదా రసాయనంతో నిండి ఉంటే గోరు లోపలికి వెళ్లదు.

వాసన ద్వారా....

తాజా, స్వచ్ఛమైన కూరగాయలను గుర్తించడానికి ఉత్తమ మార్గం వాసన. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల వాసన బలంగా ఉంటుంది. రసాయనాలు కలిగిన పండ్లు, కూరగాయల వాసన భిన్నంగా లేదా వాసన లేకుండా ఉంటాయి.

ఇలా కూరగాయల రంగును....

కూరగాయలు తాజాగా కనిపించేందుకు మార్కెట్‌లో వస్తున్న కూరగాయలకు పారాఫిన్ హైడ్రోకార్బన్ రసాయనాలు కలిపి కల్తీ రంగులు వేస్తున్నారు. కూరగాయలు లేదా పండ్లలో కృత్రిమ రంగును గుర్తించడానికి, కాటన్ గుడ్డను కొద్దిగా తేమ చేసి, కూరగాయలు, పండ్లపై రుద్దండి. కూరగాయలు, పండ్లలో కల్తీ రంగు ఉంటే ఆ గుడ్డకు అంటుకుంటుంది. ఈ కథనం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## రోజూ రెండు వేప ఆకులను తీసుకుంటే

# ఈ వ్యాధులు పేరు లేకుండా పోతాయి!

వేప ఆకుల ప్రయోజనాలు: వేప చాలా ఆరోగ్యకరమైనది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే రసాయనాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, వేప ఆకులను నమలడం ద్వారా జీర్ణవ్యవస్థలోని బ్యాక్టీరియాను నయం చేయగల సామర్థ్యం ఉంది, వేప ఆకులను 1 నెల పాటు నమలడం వల్ల శరీరంలో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో వివరంగా చూద్దాం.

**రక్తం శుద్ధి అవుతుంది.....**

వేప ఆకులుఇది యాంటీమైక్రోబయల్ మరియు రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాలను కలిగి ఉంది, ఇది దాదాపు 140 క్రియాశీల సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**చర్మ కాంతిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల చర్మం మెరుస్తుంది. వేప ఆకుల్లో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇది చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది, ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది, దాని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల శరీరంలోని బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో రెండు వెల్లుల్లి రెబ్బలు మిక్స్ చేసి మధ్యాహ్నం పూట తింటే బ్లడ్ షుగర్ మామూలే!

**సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**

వేప ఆకులుయాంటీ బాక్టీరియల్మరియు యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

**బరువు తగ్గడం :**

వేప ఆకులను నిరంతరం నమలడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం ద్వారా ఇది నిర్విషీకరణ గుణాలను కలిగి ఉండి త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**బ్లడ్ షుగర్ నియంత్రణ:**

వేప ఆకులను చాలా రోజుల పాటు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని చాలా వరకు నియంత్రిస్తుంది.



**తినడానికి సరైన మార్గం:**

ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడానికి ప్రయత్నించండి.

# యూరిక్ యాసిడ్ ప్యూరిన్ ను తొలగించే తమలపాకు!



తమలపాకులను ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారనే విషయం తెలిసిందే. తమలపాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తమలపాకులను పూజలో, అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. తమలపాకు యూరిక్ యాసిడ్ రోగులకు కూడా మేలు చేస్తుంది. తమలపాకుతో యూరిక్ యాసిడ్ సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చు. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న రోగి తమలపాకును ఎలా ఉపయోగించాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం?

**యూరిక్ యాసిడ్‌లో తమలపాకును ఎలా ఉపయోగించాలి?**

యూరిక్ యాసిడ్ రోగులు తమలపాకులను మరిగించి తాగవచ్చు. దీని కోసం, సుమారు 2 కప్పుల నీటిని తీసుకుని, అందులో 2-4 తాజా తమలపాకులను జోడించండి. ఇప్పుడు దీన్ని మరిగించి, నీరు సగం కాగానే వడగట్టి తాగాలి.

కావాలంటే తమలపాకులను మెత్తగా నూరి దాని రసం తీసి అరకప్పు గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగాలి. దీని వల్ల మీరు చాలా ప్రయోజనం పొందుతారు. అలాగే తమలపాకులను కడిగి తమలపాకులాగా నమిలి తినవచ్చు. దీనితో, ఆకులోని రసం శరీరంలోకి ప్రవేశిస్తుంది.

**తమలపాకులు తినడం వల్ల కలిగే లాభాలు?**


యూరిక్ యాసిడ్‌ను నియంత్రించండి- మీ కిడ్నీలను మెరుగుపరిచే మూలకాలు తమలపాకులలో కనిపిస్తాయి. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరం నుండి యూరిక్ ఆమ్లాన్ని తొలగిస్తుంది. ఇవి సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తాయి, ఇవి మూత్రం ద్వారా శరీరంలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్‌ను కూడా తొలగిస్తాయి.

వాపును తగ్గిస్తుంది - తమలపాకులు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. తమలపాకులలో పాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉండే అనేక బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. దీంతో వాపు సమస్య తగ్గుతుంది. శరీరంలో మంట పెరగడం వల్ల, యూరిక్ యాసిడ్ పెరిగే ప్రమాదం కూడా పెరుగుతుంది. తమలపాకుతో కీళ్లనొప్పులు కూడా తగ్గుతాయి.

విటమిన్ ఎ, సి సమృద్ధిగా - విటమిన్ ఎ, విటమిన్ సి తమలపాకులలో లభిస్తాయి. ఇది కాకుండా, యాంటీ ఆక్సిడెంట్లు తమలపాకులలో కూడా కనిపిస్తాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. తమలపాకులను తీసుకోవడం వల్ల శరీర కణాలకు నష్టం జరగకుండా చేస్తుంది. యూరిక్ యాసిడ్ తగ్గిస్తుంది.

జీర్ణక్రియ, జీవక్రియను బలపరుస్తుంది - తమలపాకులను ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి, జీవక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆహారం శరీరానికి సరిగ్గా శోషించబడుతుంది. ఈ లక్షణాలన్నీ యూరిక్ యాసిడ్ నియంత్రణలో కూడా సహాయపడతాయి.


## కిడ్నీ సమస్య ఉన్నవాళ్లు ఈ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి..



కిడ్నీలు మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. ఇవి రక్తంలోంచి వ్యర్థాలను, విషతుల్యాలను వడపోస్తాయి. మూత్రం రూపంలో వ్యర్థాలను, టాక్సిన్స్‌ను బయటకు వెళ్లగొడతాయి.దఅంతేకాదు, మన శరీరంలో యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్తత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి. ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. వాటిని సంరక్షించుకోవాలి. కానీ ఏదో రకంగా కిడ్నీ సమస్యలు వచ్చినప్పుడు కొన్ని ఆహార పదార్థాలు అస్సలు తినొద్దు. వాటిలో సోడియం అధికంగా ఉండే ఆహారాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు, కార్బోనేటేడ్ పానీయాలు, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు తీసుకోకూడదు. అరటిపండు- అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి కిడ్నీ రోగులు దీనికి దూరంగా ఉండాలి. కెఫిన్- ఇది కాకుండా కిడ్నీ రోగులు కూడా కెఫిన్‌కు దూరంగా ఉండాలి. శరీరంలో కెఫిన్ ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. దీని వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తపోటు పెరిగినప్పుడు, మూత్రపిండాలపై ఒత్తిడి పడుతుంది. అధిక ప్రోటీన్ ఆహారం వాస్తవానికి ప్రోటీన్ మన ఆరోగ్యానికి ముఖ్యమైనది, కానీ అది చాలా ఎక్కువ మన మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. ప్రోటీన్లు ఎక్కువగా తినడం వల్ల కిడ్నీపై ఒత్తిడి పడుతుంది. పప్పులు , ఇతర అధిక ప్రోటీన్ల ఆహారాలను పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి. ఊరగాయలు- కిడ్నీ రోగులు పొరపాటున కూడా పచ్చళు తినకూడదు. ఊరగాయలలో సోడియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు కిడ్నీ వ్యాధిగ్రస్తులైతే, ఈ అలవాటను మాత్రం నివారించండి.

## భూమిని తాకనున్న భారీ ఉల్క..

# యుగాంతమే అంటున్న ఇస్రో



ఓ భారీ ఉల్క భూమిని తాకనుంది. అదే జరిగితే యుగాంతమే అని ఇస్రో చీఫ్ సోమనాథన్ అంటున్నారు. 2029 ఏప్రిల్ 13న ఒకసారి.. ఆ తర్వాత 2036లో మరోసారి అతి భారీ ఉల్క భూమిని తాకనుందట. ఈ రెండింటిలో ఏది సంభవించినా యుగాంతం జరిగే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. సైబీరియాలోని తుంగుస్కా ప్రాంతంలో 1908లో ఓసారి భారీ ఉల్క పడింది. ఆ సమయంలో 2,200 చదరపు అడుగుల అడవి మొత్తం అంతరించిపోయింది. 8 కోట్ల వృక్షాలు కుప్పకూలిపోయాయి. 2029, 2036లో పడబోయే ఉల్క సైజు 370 మీటర్లు ఉంటుందట. ఉల్క సైజు 10 కిలోమీటర్లు కానీ లేదా అంత కంటే ఎక్కువ సైజు ఉన్నవి భూమికి తాకితే యుగాంతం జరిగే అవకాశాలు చాలా ఎక్కువట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్పేస్ కేంద్రాలు ఇలాంటి ఉల్కల నుంచి భూగ్రహాన్ని కాపాడేందుకు పరిశోధనలు చేపడుతున్నాయి. వీటికి ఇస్రో కూడా తన వంతు సాయం చేస్తోంది. ఇలాంటి ఉల్కలు భూమిని తగలడం అరుదైనప్పటికీ విధ్వంసం మాత్రం ఘోరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఉల్కలను ముందే పసిగట్టే టెక్నాలజీని రూపొందిస్తున్నారు.

# పొట్ట రాకూడదా? పొట్టు తియ్యొద్దు మరి!



పొట్టు తీయని ధాన్యాల (హోల్ గ్రేయిన్స్)లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయన్నది తెలిసిందే. ఈ పొట్టు కారణంగానే అవి చాలా నెమ్మదిగా జీర్ణమవుతుంటాయి. అందుకే వాటిల్లోంచి వచ్చే కార్బోహైడ్రేట్లు రక్తంలో నెమ్మదిగా కలుస్తుంటాయి. ఫలితంగా ఒంట్లోకి విడుదలయ్యే చక్కెర మోతాదులూ ఆలస్యమవుతాయి. పొట్టుతీయని వరి విషయంలో ముడి బియ్యం మాదిరిగానే పొట్టు తీయని ఓట్స్, గోధుమ, బార్లీ వంటి వాటిని అలాగే తీసుకోవడం వల్ల పొట్టుతీసిన వాటితో పోలిస్తే తక్కువగా బరువు పెరుగుతారని, అందువల్ల ఇన్సులిన్ విడుదల యంత్రాంగం కూడా నియంత్రితంగా పనిచేస్తూ పూర్తిస్థాయి ఆరోగ్యకరంగా ఉంటుందంటున్నారు పరిశోధకులు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్'లో ప్రచురితమైంది. ఇలా తినడం వల్ల ఊబకాయం తగ్గడంతో పాటు స్థూలకాయంతో వచ్చే అనేక అనర్థాలనూ తగ్గించుకోవచ్చున్నది పరిశోధకుల మాట.

## అందం కోసం బ్యూటీ పార్లర్స్ కే వెళ్లాలా ఏంటి..? అవిసె గింజలతో కూడా సాధ్యం..!




అవిసె గింజలు చాలా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్లే ప్రతి ఇంట్లో వీటిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. వీటిలో ఉండే ఓమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ అందాన్ని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. అవిసె గింజలను మూడు నుంచి నాలుగు గంటలు నీటిలో నానబెట్టి అనంతరం పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేయడంతో ముఖం అండ్ మెడ అందంగా తయారవుతుంది. అవిస గింజల పేస్ట్ ను లేదా జల్ ను తరచూ మీ చర్మంపై రాసుకోవడం ద్వారా చర్మం బిగుతుగా మారుతుంది. అదేవిధంగా నిత్యం యవ్వనంగా ఉండవచ్చు. అవిస గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి అనంతరం రోజ్ వాటర్ లో కలిపి ఫేస్ ప్యాక్ వేసుకోవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం ద్వారా మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. బయట చర్మంతో పాటు లోపలి చర్మం ఆరోగ్యంగా ఉంటేనే ముఖంపై సహజమైన మెరుపు కనిపిస్తుంది. అవిసె గింజల పొడిని ఒక గుడ్డు తెల్ల సోనాలో కలిపి ఫేస్ ప్యాక్ గా ఉపయోగిస్తే చర్మం లోపల నుంచి ఆరోగ్యంగా మారుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అదేవిధంగా అవిస గింజల నూనెను ఉపయోగించడంతో మీ జుట్టు బలంగా మారుతుంది కూడా. అదేవిధంగా మెరిసే కురుల కోసం ఈ నూనెను తలచు ఉపయోగించవచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన హెయిర్ జెల్ తో జుట్టు కుదుళ్ళ బలంగా తయారవుతాయి. జుట్టు ఒత్తుగా కూడా పెరుగుతుంది. ఇక పచ్చి అవిసె గింజలు రోజు తినడం ద్వారా మీ జుట్టు ఆరోగ్యంగా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఈ గుణాలు మన జుట్టుకి అండ్ శరీరానికి బాగా తోడ్పడతాయి. అవిస గింజలతో చేసే హెయిర్ ప్యాక్ చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలను పొడి చేసుకుని అందులో 1/2 కప్పు పెరుగు అండ్ నాలుగు చుక్కల నూనె వేసుకుని మీ జుట్టుకు పట్టిస్తే మీ జుట్టు మృదువుగా అండ్ చుండ్రు పోతుంది కూడా. ఇన్ని ఉపయోగాలున్న అవిస గింజలను ప్రతి రోజు కాకపోయినా వారానికి రెండు రోజులు మీ మొఖానికి అండ్ హెయిర్ కి అప్లై చేసి ఈ అద్భుతమైన బెనిఫిట్స్ ని మీ సొంతం చేసుకోండి.

# కొత్త సిమ్ కార్డ్ రూల్స్!..



ఒకే పేరుతో అనేక సిమ్ కార్డులను తీసుకోవడం వల్ల ఇప్పుడు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. టెలికామ్ చట్టంలో పేర్కొన్నదానికంటే కూడా ఎక్కువ సిమ్ కార్డులను తీసుకుంటే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. పదేపదే నిబంధనను ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుంది. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవచ్చు. ఒక పేరు మీద ఎన్ని సిమ్ కార్డులున్నాయని ఎలా తెలుసుకోవాలి అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవాలి అనే అంశం, వారు ఎక్కడ సిమ్ కార్డు తీసుకుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా ఒక వ్యక్తి తొమ్మిది సిమ్ కార్డులను తీసుకోవచ్చు. అయితే జమ్మూ & కాశ్మీర్, అస్సాం, ఈశాన్య లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియాలలో అయితే ఒక వ్యక్తి ఆరు సిమ్ కార్డులను మాత్రమే తీసుకోవాలి. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను అమలులోకి తెచ్చింది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను ఉల్లంఘించి.. నిర్ణయించిన సంఖ్యకంటే ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే వారికి జరిమానా విధించే అవకాశం ఉంది. ఆ తరువాత మళ్ళీ ఈ రూల్ అతిక్రమిస్తే మొదటిసారి నేరానికి రూ. 50000 వరకు జరిమానా విధిస్తారు. ఆ తరువాత మళ్ళీ రిపీట్ అయితే.. రూ. 2 లక్షల జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలుపాలయ్యే అవకాశం కూడా ఉంది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ప్రకారం.. మోసం, చీటింగ్ చేయడానికి సిమ్ కార్డ్‌లను ఉపయోగిస్తే, అటువంటి వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 50000 జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష, జరిమానా రెండూ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయని తెలుసుకోవడానికి ప్రభుత్వం 'సంచార్ సాథీ' అనే ప్రత్యేక పోర్టల్‌ని ప్రవేశపెట్టింది. ఇందులో మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డ్‌లు రిజిస్టర్ అయ్యాయో చాలా సులభంగా చెక్ చేసుకోవచ్చు.

# ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది.

దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతంరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ ఫైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా - కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2 - సిద్దమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది.

మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి.

వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్సయ్యిందా



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు ఫుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం.

మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్ధం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్ధమో అర్థం కానీ సన్నివేశం ఏర్ప డుతుం ది. మరి టీజర్ రిలీజ్ తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

# జాకీచాన్-శింబు కాంబినేషన్ ఊహించారా?



ఇటీవలే ముంబై వచ్చిన జాకీ చాన్ బాలీవుడ్ లో పూర్తిస్థాయిలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఛాన్స్ బాలీవుడ్ లో రాలేదు కానీ మాలీవుడ్ లో మాత్రం వచ్చినట్లు కనిపిస్తుంది. జాకీ చాన్ - శింబు హీరోలుగా మాలీవుడ్ లో ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.

దీనికి జ్యూడ్ అంథోనీ జోసెఫ్ దర్వకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఓ కీలక పాత్రలో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఆ సంగతి పక్కన బెడితే అనూహ్యంగా ఈ కాంబినేషన్ తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది. భారతీయ చిత్రాల్లో నటించాలని ఉందని జాకీచాన్ చాలా సందర్భాల్లో ఇండియా వచ్చినప్పుడు చెప్పారు. కానీ సీరియస్ గా ఆయన ముంబైలో ఉండి ప్రయత్నాలు చేసింది లేదు. అయితే కొన్ని ఒకటి రెండు చిత్రాల కోసం జాకీచాన్ బాలీవుడ్ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంలో చేసారు. కానీ అవి పెద్దగా ఆడలేదు.

ఆ తర్వాత ఆయన భారతీయ చిత్రాలపై దృష్టి పెట్టలేదు. తాజాగా కరాటే కిడ్ లెజెండ్స్ ప్రచారంలో భాగంగా హిందీ సినిమా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీష్ లో రిలీజ్ అవుతుంది. జాకీచాన్ అంటే భారత్ లో అన్ని భాషలకు సుపరిచితుడే.

విదేశీ నటుడైనా? గ్రామాల్లోనూ జాకీ చాన్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు. అలాంటి నటుడితో శింబు కలవడం అన్నది ఆసక్తికరం. శింబు కెరీర్ విషయంలో సరైన అవకాశాలు ఇప్ప డిప్పుడే అందుకుంటున్నాడు. థగ్ లైఫ్ లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత శింబు ఇమేజ్ రెట్టింపు అవుతుంది అనే అంచనాలున్నాయి. ఇంతలోనే జాకీఛాన్ తో సినిమా శింబు సినిమా అనే ప్రచారం పీక్స్ కు చేరుతుంది.

## మరో ఉదయం మూవీ

# హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?


సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. తాజాగా రేపు బైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి.
.

మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి.స ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది.

అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.




# రెండు క్లైమాక్సులు కన్ఫ్యూజ్ చేయవా?



ఇటీవలే - హౌస్ ఫుల్ - ఫ్రాంఛైజీ నుంచి కొత్త సినిమా ట్రైలర్ విడుదలై బంపర్ హిట్టయింది. ఈ ట్రైలర్ సినిమాపై ఉత్కంఠను పెంచింది. ఒక గంటలోపు ఇది 9 లక్షల వీక్షణలను పొందింది. ఇది 163 నిమిషాల రన్‌టైమ్‌తో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమని తెలుస్తోంది.

జూన్ 6న సినిమా రిలీజ్ కానుండగా, ఈ సస్పెన్స్ మిస్టరీ, కామెడీ డ్రామా సినిమాకి రెండు క్లైమాక్సులు ఉంటాయని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులో చివరి వరకూ హంతకుడు ఎవరు? అనేది ఎవరికీ తెలీదట. ఇలాంటి సస్పెన్స్ ఇంతకుమునుపు ఎన్నడూ ప్రేక్షకులు అనుభవించి ఉండరు అని చెబుతున్నారు. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ,అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని హౌస్‌ఫుల్ 5 , హౌస్‌ఫుల్ 5... అనే రెండు పేర్లతో రిలీజ్ చేస్తారట. ఈ చిత్రానికి రెండు క్లైమాక్సులు ఉన్న విషయాన్ని సాజిద్ నడియాడ్ వాలా స్వయంగా రివీల్ చేయడం ఆసక్తిని పెంచింది. ఒక రకంగా రెండు క్లైమాక్సులు అనే కాన్సెప్ట్ నిజంగా ఆశ్చర్యం కలిగించేది. మిస్టరీ థ్రిల్లర్ హాలీవుడ్ రేంజులో ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టిపడేస్తుందని చెబుతున్నారు. అయితే రెండు క్లైమాక్సులు దేనికి? అంటే...

కచ్చితంగా దక్షిణాది ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్ కి రెండో ఆప్షన్ ఇచ్చారా? అన్న చర్చా సాగుతోంది. ప్రేక్షకుల అభిరుచి మేరకే మేకర్స్ తెలివిగా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. మరో ఐదారు రోజులు ఆగితే దీనిపై థియేటర్లలోనే ఆడియెన్ కి క్లారిటీ వచ్చేస్తుంది. వెయిట్ అండ్ సీ..

# అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?



హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఇంకేముంది.. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం



జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ దానికి అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశురామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది. అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమాన పడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్



అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com